ప్రజాబలం

25 జూన్ 2026 గురువారం

# లక్షల లెక్కలు కాగితాలపై? కోట్ల లెక్కలు క్షేత్రస్థాయిలో!

మనం ఎప్పుడూ కొన్ని తప్పుడు ప్రశ్నలు అడుగుతూంటాం.ఒక ఎంపీ జీతం ఎంత?ఒక ఎమ్మెల్యేకు ఎన్ని అలవెన్సులు వస్తాయి?ప్రజాప్రతినిధులకు ఎన్ని సౌకర్యాలు ఉన్నాయి? ఇలాంటివే?సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో, టీ స్టాళ్ల దగ్గర? ఈ చర్చ ఎక్కువగా జరుగుతుంది. కానీ ఈ క్రమంలో అవసరమైన ఓ ప్రశ్న మాత్రం ఎక్కడో మిస్సవుతోంది. అదేంటో తెలుసా?ఒక ఎంపీ కావడానికి ఎంత ఖర్చవుతుంది? ఒక ఎమ్మెల్యే సీటు గెలవడానికి ఎంత డబ్బు ఖర్చవుతుంది అని. ఎందుకంటే ..2024 ఎన్నికల్లో భారతదేశం ఖర్చు చేసిన మొత్తం అమెరికా ఎన్నికల ఖర్చును కూడా దాటిపోయింది. అదెంత..అలా ఎలా జరిగింది అంటారా?దేశం మొత్తం కలిపి 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఖర్చైన మొత్తం డబ్బు దాదాపు ?1.35 లక్షల కోట్లు అని నివేదికలు చెబుతున్నాయి. ఈ సంఖ్య ఎంత పెద్దదంటే? భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు? ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రజాస్వామ్యంగా కూడా మారుతోందా అనే ప్రశ్నను లేవనెత్తే స్థాయిలో ఉంది.ఎన్నికల ఖర్చు గ్రాఫ్ 2014 ? ?30,000 కోట్లు2019 ? ?60,000 కోట్లు 2024 ? ?1,35,000 కోట్లుఅంటే? కేవలం 10 ఏళ్లలో ఎన్నికల ఖర్చు నాలుగు రెట్లు పెరిగిందిఎన్నికల సంఘం ప్రకారం ఒక లోక్‌సభ అభ్యర్థి గరిష్టంగా ?95 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి. ఎమ్మెల్యే అభ్యర్థులకు కూడా పరిమితి ఉంది. కాగితాలపై చూస్తే అంతా బాగానే కనిపిస్తుంది. కానీ రాజకీయాలను దగ్గరగా గమనించే వారికి ఒక విషయం స్పష్టంగా తెలుసు.ఎన్నికలు నామినేషన్‌తో మొదలవ్వవు. దానికి నెలల ముందు నుంచే మొదలవుతాయి. ప్రచారానికి టీమ్ లు , సోషల్ మీడియా టీమ్‌లు, సర్వేలు, వ్యూహకర్తలు, కార్యకర్తల నిర్వహణ, సమావేశాలు, ర్యాలీలు? ఇవన్నీ అధికారిక లెక్కల్లో కనిపించవు.అందుకే ఒక తీవ్రమైన పోటీ ఉన్న ఎంపీ స్థానం కోసం ?30 కోట్ల నుంచి ?50 కోట్ల వరకు ఖర్చవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. కొన్ని అసెంబ్లీ స్థానాల్లో కూడా ఖర్చు ?10 కోట్ల నుంచి ?25 కోట్ల వరకు వెళ్తోందని అంచనాలు ఉన్నాయి.ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే పోస్టర్లు, పాంప్లేట్లు, కొన్ని సభలు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. డిజిటల్ వార్ రూమ్స్. డేటా అనలిటిక్స్. మీడియా ప్రకటనలు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు. ప్రత్యేక పీఆర్ టీమ్ లు. హెలికాప్టర్లు. భారీ కాన్వాయ్‌లు. వేలాది మంది కార్యకర్తల నిర్వహణ. ఇవన్నీ చూస్తే? ఎలక్షన్స్ ఇప్పుడు కార్పొరేట్ మార్కెటింగ్ క్యాంపెయిన్ గా అనిపిస్తున్నాయి.ఖచ్చితంగా చెప్పాలంటే ?ఒక కంపెనీ తన ఉత్పత్తిని అమ్మడానికి ఎంత ప్లాన్ చేస్తుందో? రాజకీయ పార్టీలు కూడా ఓటును పొందడానికి అంతే ప్రణాళికతో పనిచేస్తున్నాయి.సంఖ్య వినడానికి పెద్దగా అనిపిస్తుంది. కానీ దాని పరిమాణం అర్థం కావాలంటే మరో కోణంలో చూడాలి. ఆ డబ్బుతో వేలాది ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించవచ్చు. వందలాది ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించవచ్చు. లక్షల మంది విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించవచ్చు. కానీ ఆ మొత్తం డబ్బు కేవలం కొన్ని వారాల ఎన్నికల ప్రచారంలో ఖర్చయిందంటే ఆశ్చర్యం వేస్తుంది. ఇవి లేకుండా ఎన్నికలలో పోటీ చెయ్యలేమా అంటే..పోటీ ప్రపంచంలో తప్పదు అంటారు.ఎన్నికల సమయంలో నగదు, మద్యం, బంగారం, బహుమతులు పట్టుబడ్డాయనే వార్తలు మనం తరచూ చూస్తుంటాం. కానీ వాటి మొత్తం విలువ ఎప్పుడైనా గమనించారా?2019 ఎన్నికల్లో సీజ్ చేసిన నగదు, బంగారం, మద్యం, డ్రగ్స్ తదితర వస్తువుల విలువ ?3,477 కోట్లు.2024లో అది ?10,000 కోట్లకు పైగా చేరింది.అంటే ఐదేళ్లలో దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఇక్కడ మరో ప్రశ్న కూడా ఉంది. పట్టుబడింది ఇంత ఉంటే? పట్టుబడనిది ఎంత ఉంటుంది? ఒక్కసారి ఆలోచించండి.మనం ఓటు వేయడానికి పోలింగ్ బూత్‌కు వెళ్తాం. కొన్ని నిమిషాల్లో పని అయిపోతుంది. కానీ ఆ ఒక్క ఓటు కోసం రాజకీయ వ్యవస్థ ఎంత ఖర్చు పెడుతోందో లెక్కలు తెలిస్తే మతిపోతుంది. అంచనాల ప్రకారం 2024 ఎన్నికల్లో ఒక్కో ఓటరుపై సగటున దాదాపు ?1,400 ఖర్చయింది. అంటే నలుగురు ఓటర్లు ఉన్న ఒక కుటుంబం కోసం సగటున ?5,600.ఒక ఓటు కోసం ఇంత ఖర్చు పెట్టే వ్యవస్థ? ఆ ఓటు వెనుక ఉన్న పౌరుడి జీవితాన్ని మెరుగుపరచడానికి ఎంత ఖర్చు పెడుతోంది? అని.ప్రజాస్వామ్యం అందరికీ అవకాశం ఇవ్వాలి. కానీ ఎన్నికలు రోజు రోజుకీ మరింత ఖరీదైనవిగా మారుతున్న కొద్దీ ఒక ప్రమాదం పెరుగుతోంది. సామర్థ్యం ఉన్నవాళ్లు కాదు? సంపద ఉన్నవాళ్లు ముందుకు వచ్చే పరిస్థితి ఏర్పడుతోంది.ఎన్నికలు అంటే అభ్యర్థుల మధ్య పోటీగా కాకుండా? ఆర్థిక శక్తుల పోటీగా మారే ప్రమాదం వచ్చేసింది. ఈ క్రమంలో రాజకీయాల్లోకి రావాలనుకునే ఒక సాధారణ ఉపాధ్యాయుడు, ఒక రైతు, ఒక సామాజిక కార్యకర్తకు నిజంగా అవకాశం ఉంటుందా?అందుకే ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే నాయకుల జీతాలను మాత్రమే కాదు? ఎన్నికల్లో ప్రవహిస్తున్న డబ్బును కూడా ప్రశ్నించారు.

# గిరిజనుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకి వినతి పత్రం సమర్పించిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



బండారు దత్తాత్రేయ మాజీ గవర్నర్ నేడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లగారిని లోక్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజనుల భూ హక్కుల పరిరక్షణ, పోడు వ్యవసాయం సమస్యల పరిష్కారం, 1/70 చట్టం సమర్థవంతమైన అమలు, పెసా (ఖఇూం) చట్టం అమలు, అటవీ హక్కుల చట్టం కింద అర్హులైన గిరిజనులకు హక్కుల కల్పన, గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి అవకాశాల మెరుగుదల వంటి పలు కీలక అంశాలను శ్రీ దత్తాత్రేయ గారు గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు.అలాగే గిరిజనుల సంక్షేమం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో భూ ఆక్రమణలు, అభివృద్ధి లోపం, ఉపాధి అవకాశాల కొరత వంటి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర గిరిజన సలహా మండలి (ుతీతిఎజీశ్రీ ంటలతిబనీతీఎ అనీబీనిఇతిశ్రీ) ద్వారా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గిరిజనుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైన సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దత్తాత్రయ మాట్లాడుతూ గిరిజన సమాజ అభ్యున్నతి, వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు

# జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 24:జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. బ్యాంకు శాఖల నుంచి ప్రతినిధులు హాజరు కాకపోతే ఆ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, వివరణ కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులకు లేఖలు పంపిస్తామని హెచ్చరించారు.

బుధవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్చి--2026 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భారతీయ రిజర్వు బ్యాంకు అధికారులు, జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు అధికారులు, ప్రధాన బ్యాంకు ప్రతినిధులు, వివిధ బ్యాంకుల జిల్లా అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాకు 2025--26 సంవత్సరానికి గాను రూ.82,487 కోట్ల వార్షిక రుణ లక్ష్యం నిర్దేశించగా, రూ.1,86,975 కోట్ల రుణాలు పంపిణీ చేసి 226.67 శాతం లక్ష్య సాధన జరిగినట్లు సమావేశంలో వెల్లడించారు.

జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు రూపొందించిన రుణ సామర్థ్య ప్రణాళిక ప్రకారం 2026--27 సంవత్సరానికి జిల్లాకు రూ.95,163 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక కేటాయించారు. ఇందులో ప్రాధాన్య రంగాలకు రూ.33,290 కోట్లు కేటాయించగా, వ్యవసాయ రంగానికి రూ.3,056 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.27,882 కోట్లు, విద్యా రుణాలకు రూ.325 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.1,410 కోట్లు, ఇతర ప్రాధాన్య రంగాలకు రూ.2,292 కోట్లు కేటాయించారు.2025--26 సంవత్సరంలో వ్యవసాయ రంగంలో రూ.2,996.65 కోట్ల లక్ష్యానికి గాను రూ.6,173.60 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగంలో రూ.23,042 కోట్ల లక్ష్యానికి గాను రూ.23,490 కోట్లు సాధించినందుకు బ్యాంకర్లు, జిల్లా అధికారులనుఅదనపు కలెక్టర్ అభినందించారు.అయితే విద్యా రుణాల విషయంలో రూ.801.41 కోట్ల లక్ష్యానికి గాను కేవలం రూ.430.07 కోట్లు మాత్రమే సాధించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాధాన్య, ప్రాధాన్యేతర రంగాల్లో నిర్దేశించిన లక్ష్యాలను మరింత సమర్థవంతంగా సాధించాలని బ్యాంకర్లకు సూచించారు.గృహ రుణాల విభాగంలో రూ.15,593 కోట్ల లక్ష్యానికి గాను రూ.16,248.48 కోట్లు సాధించడం అభినందనీయమని సమావేశంలో పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది









**వేములవాడ ప్రజాబలం ప్రతినిధి జూన్ -24** వేములవాడ పట్టణంలోని గంగాపుత్రుల ఆధ్వర్యంలో శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకుని కళ్యాణంలో పాల్గొన్నారు.

అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు, గంగపుత్రులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గంగపుత్రులు, స్థానిక ప్రజలు, మహిళలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మాధవి రాజు,నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ పీర్ మహమ్మద్ , గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పరిశయ్య, పంపరి దేవయ్య,కూర దేవయ్య, గంగపుత్ర యూత్ అధ్యక్షులు కూర దేవేందర్, కూర బాలరాజు, పంపరి గోపాల్ , కూర లచ్చయ్య,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బుట్టాయగూడెం మండలంలోకి ప్రవేశించిన పెద్దపులి

ఏలూరు: జిల్లాలో సంచరిస్తున్న పెద్దపులి బుట్టాయగూడెం మండలంలోకి ప్రవేశించింది. నిమ్మలగూడెం శివారు పాలకుంట చెరువు వద్ద పులి దాడిలో 2 ఆవులు మృతి చెందాయి. సమీప అటవీ ప్రాంతాల్లో ఎవరూ ఒంటరిగా తిరగవద్దని అటవీ అధికారుల సూచించారు. అటవీ అధికారులు మైకు ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. పులికి అమర్చిన రేడియో కాలర్‌తో కదలికలను సిబ్బంది పరిశీలిస్తున్నారు.పవన్‌కల్యాణ్, ఉన్నతాధికారుల ఆదేశాలతో అధికారులు అప్రమత్తమయ్యారు

## ఓటర్ల సవరణపై అందరూ అప్రమత్తంగా ఉండాలి... కాంగ్రెస్ ఓట్లను తొలగించడానికి బీజేపీ చేస్తున్న కుట్రలను అడ్డుకోండి:జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డిలో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గంలోని 282 మంది బి.ఎల్.ఏలు, ఇంచార్జ్ లు,ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు,ఎమర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసి "సర్" ప్రక్రియపై చర్చించిన జగ్గారెడ్డి,ఈనెల 25 నుండి జరిగే ఓటర్ల సవరణపై అందరూ అప్రమత్తంగా ఉండాలి.. ఓటర్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత మీదే, మళ్ళీ జూలై 6వ





తేదీన ఈ విషయంపై లోతుగా చర్చిద్దాం, "సర్" ప్రక్రియ ముగిసేవరకు 4 సార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం,ప్రతీ మీటింగులోనూ బి.ఎల్. ఏ లు,ఇంచార్జ్ లు, గెలిచిన, ఓడిన సర్పంచ్ లు, కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు పాల్గొనాల్సిందే,282 మంది బిఎల్ఏలు,ఇంచార్జ్ లు ఫుల్ టైం కేటాయించాలి,మీకు ఇచ్చిన కార్డులు జాగ్రత్తగా కాపాడుకోండి,మీకు తగిన గుర్తింపు ఉంటుంది. మీ పని తీరు ఆధారంగానే ఈ గుర్తింపు ఉంటుందని మరవద్దు,జగ్గారెడ్డి ఈ సమావేశానికి హాజరైన డిసిసి అధ్యక్షురాలు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల, పార్లమెంట్ ఇంచార్జ్ ప్రీతం, దయాకర్ రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఎన్నికల కమిషన్ కంట్రోల్ లో ఉంటుంది,రాహుల్ ప్రధాని కావడానికే ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నాం,ప్రధాని మోదీ ఏం చెబితే ఎన్నికల కమిషన్ అది చేస్తున్నది,కొన్ని రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు కారణంగా బీజేపీ అనుకూల ఫలితాలు వచ్చాయి,అందుకే రాహుల్ గాంధీ అప్రమత్తమై ఈ మీటింగులు పెట్టుకోమన్నారు,మన దేశంలో 543 ఎంపీ లలో 300 మంది కాంగ్రెస్ గెలిస్తేనే రాహుల్ ప్రధాని అవుతారు,ఇప్పుడు ప్రజల పక్షాన రాహుల్ గాంధీ పార్లమెంట్ లో కొట్లాడుతున్నారు,కానీ రాహుల్ ప్రధాని అవుతేనే ఈ ఓట్ల పంచాయతీ ఓడుస్తుంది,మెదక్ పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీ గెలవాలి,గెలిస్తేనే దుర్మార్గమైన పాలన ఆగిపోతుంది,మంచి పాలన రాహుల్ గాంధీతో వస్తుంది,అందుకే పార్టీ డైరెక్షన్ లో ఈ జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించాలి :: ఆర్‌డీఓ, ఈఆర్ఓ, కృష్ణవేణి

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 24 ములుగు**బుధవారం ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కృష్ణవేణి



జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు నియోజకవర్గ పరిధిలో నమోదిత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ ఆమె మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2026 జూన్ 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాల సేకరణ కోసం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం జూన్ 25వ తేదీ నుంచి జూలై 1వ తేదీ వరకు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల సిబ్బందికి రాజకీయ పార్టీలు సహకరించి అర్హులైన ప్రతి ఓటరికి ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నమోదిత రాజకీయ పార్టీల నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు-1 తమ పార్టీకి సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లు-2లకు గుర్తింపు కార్డులు జారీ చేసి అందజేయాలని తెలిపారు. ప్రత్యేక సవరణ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు చురుకుగా పాల్గొని ఎన్నికల సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓటరు జాబితా నాణ్యతను మరింత మెరుగుపరచడం, అర్హులైన ప్రతి పౌరుని పేరు ఓటరు జాబితాలో నమోదు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ తహసిల్దార్ విజయభాస్కర్, ఎన్నికల సూపరింటెండెంట్ సలీం, డిప్యూటీ తహసిల్దార్ నితీష్ కుమార్,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో ములుగు జిల్లా సత్తా చాటుతుంది

### క్రీడాకారుల కోసం అథ్లెటిక్స్ స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరు మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి జూన్ 24 ములుగు** బుధవారం ములుగు ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, భారత ఒలింపిక్ సంఘం, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్ 2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.



ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా మారుమూల ప్రాంతం అయినప్పటికీ క్రీడా రంగంలో విశేష ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందుతోందన్నారు. జిల్లాకు చెందిన అనేక మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచి దేశ విదేశాల్లో ములుగు ఖ్యాతిని చాటుతున్నారని తెలిపారు.

పేదరికం, వెనుకబడిన పరిస్థితులు ఉన్నప్పటికీ జిల్లాలోని పిల్లల్లో ఉన్న ప్రతిభ అపారమని,వాలీబాల్, ఆర్చరీ వంటి క్రీడల్లో ములుగు జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి పతకాలు సాధించిన చరిత్ర ఉందన్నారు. క్రికెట్ సహా ఇతర క్రీడల్లో కూడా విద్యార్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

జిల్లాలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అథ్లెటిక్స్ స్టేడియం ఏర్పాటు కోసం వచ్చిన ప్రతిపాదన మేరకు రూ.4 కోట్ల నిధులను వెంటనే మంజూరు చేయించామని, భవిష్యత్తులో అవసరమైన అదనపు సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండటంతో పాటు క్రీడలపై పూర్తి ఏకాగ్రతతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న క్రీడలో విజయం సాధించి ములుగు జిల్లా ఖ్యాతిని మరింత పెంచాలని,తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షిస్తూ మంత్రి అనసూయ సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీఈవో సిద్ధార్థ రెడ్డి, డి.ఎస్.పి రవీందర్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పగడాల వెంకటేశ్వర రెడ్డి, పీడీలు, పి ఈ టి లు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గురువారం 24 06 2026 రాజుపేట గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమం

### :: జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



**ఏటూరు నాగారం డివిజన్ ప్రజాబలం ప్రతినిధి జూన్ 23**మంగపేట మండలం రాజుపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఉదయం 8:00 గంటలకు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపేందుకు మంత్రి దనసరి అనసూయ సీతక్క సమక్షంలో మంగపేట మండల పరిధిలోని అక్కినేపల్లి మల్లారం, బ్రాహ్మణపల్లి, రాజుపేట, కత్తిగూడెం, నిమ్మగూడెం, దోమెడ, రామచంద్రునిపేట, వాడేగూడెం, రమణక్కపేట, చుంచుపల్లి, వాగుడుగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని ప్రజల కోసం ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు.

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా కోరారు.

ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ, డీఎఫ్ఓ, అదనపు కలెక్టర్లు,ఆర్డీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని శాఖల ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## పాలనపై పట్టు తప్పుతోందా...

విజయవాడ జూన్ 24, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈ దఫా ఎందుకో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పాలనను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వంపై పూర్తిగా గ్రిప్ కొరవడినట్లుంది. గతంలో ముఖ్యమంత్రిగా చూసిన చంద్రబాబుకు, నేటి చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ఈ మాట పార్టీ నేతలే చెబుతున్నారు. జగన్ ను రాజకీయంగా బలహీనం చేయాలన్న ఆలోచన తప్ప పార్టీకి అండగా ఉన్న వారిని తమ వెంటనే ఉంచుకునే విషయంలో మాత్రం విఫలమవుతున్నారనిపిస్తుంది. అయితే చంద్రబాబు కు ఇది తెలియంది కాదు. వచ్చే ఎన్నికల్లో ఇటు పవన్ కల్యాణ్ మద్దతు, అటు బీజేపీ అండతో గెలుస్తామన్న ధీమాతోనే అలా వ్యవహరిస్తూ ఉండి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. విజయవాడ సాయికృష్ణ వ్యవహారాన్ని సరిగ్గా ప్రభుత్వం డీల్ చేయలేక పోయింది. అనవసర తల నొప్పిని కొని తెచ్చుకున్నట్లయింది. ఆదిలోనే చర్యలకు దిగి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సాయికృష్ణ వ్యవహారంలో ప్రధాన కారకులైన పోలీసులను సస్పెండ్ చేసి ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదు. అలాగే ఈ విషయంలో అసలు నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. చివరకు చంద్రబాబు రంగంలోకి దిగే వరకూ చర్యలు తీసుకోలేదు. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ వ్యవహారాన్ని లైట్ తీసుకున్నారు. చివరకు సిట్ ను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. సంఘటన తెలిసిన వెంటనే సమర్థుడయిన టీడీపీ నేతను ఆ కుటుంబం వద్దకు పంపి ఉంటే బాగుండేది. వంగవీటి రాధా కృష్ణ లాంటి నేతలయితే మరింత బాగుండేదన్న అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతుంది. వంగవీటి రాధా వెళ్లి ఉంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదంటున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో 27 శాతం ఓటు బ్యాంకు ఉన్న కాపు సామాజికవర్గంపై వైసీపీ కన్నేసిందని తెలుసు. పవన్ కల్యాణ్ నుంచి ఆ వర్గాన్ని వేరు చేసే యత్నం చేస్తుందని తెలుసు. కానీ ప్రభుత్వం, పార్టీ కానీ పెద్దగా పట్టించుకోకపోవడంతోనే ఈ సమస్య తీవ్రమయిందన్న అభిప్రాయం టీడీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. రెండేళ్లు పూర్తయింది. మూడేళ్లు మరింత కూటమి ప్రభుత్వానికి కీలకం. కాపు,కమ్మ, బీసీ, మాదిగ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకోకపోతే మాత్రం తీవ్ర నష్టం జరిగే అవకాశముంటుందన్న అభిప్రాయం పార్టీ నేతల నుంచే వ్యక్తమవుతుంది. తస్మాత్ జాగ్రత్త.. అంటూ చెబుతున్నారు.

# ఆరు ఆలయాలకు శ్రీ వాణి నిధులు

విజయవాడ జూన్ 24, ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టు నిధులను ఉపయోగించి ఆరు దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఇందులో ఏపీ నుంచి మూడు ఆలయాలు, తెలంగాణలోని మూడు ఆలయాలు ఉన్నాయి. ఆయా ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం శ్రీవాణి ట్రస్టు నిధుల కేటాయింపునకు సైతం ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాటలో ఉన్న మహాకాళేశ్వర ఆలయానికి అత్యధికంగా రూ.4.60 కోట్లు కేటాయించారు.శహిందూ దేవాలయాల అభివృద్ధి. హిందూ ధర్మపరిరక్షణ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు, శ్రీవాణి ట్రస్ట్ తీర్మానాల మేరకు తెలుగు రాష్ట్రాలలోని ఆరు దేవాలయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆరు ఆలయాల పునర్నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చుచేసేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.ఇక ఆ ఆరు దేవాలయాల విషయానికి వస్తే.. ఈ జాబితాలో ధర్మవరం సిద్ధయ్యగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, అనకాపల్లి జిల్లా మునగపాకలోని వేంకటేశ్వరస్వామి ఆలయం, కర్నూలు జిల్లాలోని హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ ఆలయం, తెలంగాణకు సంబంధించి సికింద్రాబాద్ శ్రీగిరిలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, సిద్ధిపేట జిల్లాలోని దొమ్మాట మహాకాళేశ్వర ఆలయం, సంగారెడ్డి జిల్లా కించన్ పల్లి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి.అలాగే ఏయే ఆలయాలకు ఎంత మొత్తం నిధులు కేటాయించాలనే దానికి కూడా ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలియజేసింది. ఈ ఆరు ఆలయాల్లో అత్యధికంగా దొమ్మాట శ్రీమహాకాళేశ్వర ఆలయం అభివృద్ధి కోసం 4 కోట్ల 60 లక్షలు శ్రీవాణి ట్రస్టు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించింది. మునగపాక వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.1.75 కోట్లు, హుస్సేనాపురం సుంకులమ్మ, మారెమ్మ దేవాలయానికి రూ.1.10 కోట్లు, కించన్ పల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయానికి రూ.1.09 కోట్లు, శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.50లక్షలు, ధర్మవరం శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి రూ.50.85లక్షల చొప్పున కేటాయించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించింది.

మరోవైపు శ్రీవాణి ట్రస్టు నిధులను కేవలం హిందూ దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. హిందూ ఆలయాలకు సంబంధించిన నిధులను వాటి పరిరక్షణకు మాత్రమే ఉపయోగిస్తామని ఆనం తేల్చిచెప్పారు. ఇదే సమయంలో షిరిడీ సాయిబాబా హిందూ ధర్మశాస్త్రాలలో లేరన్న దేవాదాయ శాఖ మంత్రి.. షిరిడీ సాయి ఆలయాలకు శ్రీవాణి ట్రస్టు నిధులను ఖర్చు చేసేది లేదనే క్లారిటీ పరోక్షంగా ఇచ్చారు.

# జనసేన గూటికి అవంతి..

విశాఖపట్టణం, జూన్24, ట్రెండ్‌కి తగ్గట్టు ఎప్పటికప్పుడు పొలిటికల్ ప్లేగ్రౌండ్ మార్చే ఆ మాజీ మంత్రి ఇప్పుడు కొత్తగా ఆలోచిస్తున్నారా? ఇప్పటి వరకు తాను ఎంట్రీ ఇవ్వని పార్టీలోకి అడుగుపెట్టబోతున్నారా? ఆ మాజీ మంత్రి రాజకీయ గమ్యస్థానం ఫిక్స్ అయింది, ఇక పార్టీ మారే ముహూర్తమే మిగిలి ఉందన్న ప్రచారం నిజమేనా? ఎవరా ఎక్స్ మినిస్టర్? ఏ పార్టీలోకి వెళ్ళాలనుకుంటున్నారు? రాజకీయాల్లో ఎంత ఎక్కువ సహనంతో ఉంటే అంత మంచి పదవులు దక్కుతాయన్నది విస్తృతాభిప్రాయం. అందుకు చాలా ఉదాహరణలు కూడా కనిపిస్తుంటాయి. అదే సమయంలో దుందుడుకు నిర్ణయాలు తీసుకుని దెబ్బతిన్న వాళ్ళకు కూడా కొదవలేదు. ఈ విషయాన్ని బాగా ఒంటబట్టించుకుని సమయానుకూల నిర్ణయాలు తీసుకునే ఉత్తరాంధ్ర పొలిటికల్ లీడర్స్‌లో ఒకరు అవంతి శ్రీనివాస్. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఒకటి రెండు సార్లు మాత్రమే స్పందించిన అవంతి? రీఛార్జ్ మోడ్‌లోకి వచ్చారన్న సంగతి ఆసక్తి రేపుతోంది. అదే సమయంలో ఆయన ఏ పార్టీలో చేరతారన్న చర్చలు ఇంకా ఇంట్రస్టింగ్‌గా జరుగుతున్నాయి. రెండు సార్లు ఎమ్మెల్యే, ఒక సారి ఎంపీగా గెలిచిన ముత్తంశెట్టి శ్రీనివాస్ అలియాస్ అవంతి శ్రీనివాస్ మూడు సార్లు మూడు వేరువేరు పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఎన్నికలకు ముందు పోటీ చేసే సీటే కాదు, గెలిచే పార్టీ మీద ఆయన పర్ఫెక్ట్ సర్వేలతో రంగంలోకి దిగుతారనే ప్రచారం ఉంది. మెగాస్టార్‌గా చిరంజీవి ఊపు, కాపు ఫ్యాక్టర్ లెక్కలేసుకుని 2009లో తొలిసారి భీమిలి నుంచి ప్రజారాజ్యం పార్టీ తరపున బరిలో దిగి గెలిచారు అవంతి. తర్వాత 2014లో టీడీపీ గూటికి చేరి అనకాపల్లి ఎంపీగా విజయం సాధించారు. ఇక 2019లో వైసీపీలో చేరిన శ్రీనివాస్? పట్టుబట్టి మరీ భీమిలి అసెంబ్లీ సీటు దక్కించుకున్నారు. ఆ ఎన్నికల్లో గ్రేటర్ విశాఖ పరిధిలో మూడు స్థానాలు వైసీపీ గెలుచుకోగా నాలుగు సీట్లు టీడీపీ కైవసం చేసుకుంది. పెందుర్తి, గాజువాక నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఫస్ట్ టైం కావడం, కాపు ఈక్వేషన్‌తో వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఛాన్స్ కొట్టేశారాయన. నాడు మూడేళ్ళు జిల్లాలో ఏకైక మంత్రిగా ఓ వెలుగు వెలిగారు. ఈ సమయంలో టీడీపీ, జనసేనలను విపరీతంగా టార్గెట్ చేసేవారు అంతి. ఆ విషయంలో సొంత సామాజికవర్గంలో వ్యతిరేకత వచ్చినా? పార్టీ లైన్ మాత్రం తప్పలేదనే నమ్మకాన్ని అధినాయకత్వానికి కలిగించగలిగారని అంటారు. దాంతో ఇక కప్పదాట్లు ఉండబోవని, ఫ్యాన్ పార్టీకి ఫిక్స్ అయ్యారనే అంతా ఊహించారు.కానీ? 2024 ఎన్నికలు ముగిసి కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే కొత్త ఆప్షన్ ఎంచుకున్నారు ఈ మాజీ మంత్రి. వైసీపీ వైఫల్యాలను ఏకరువు పెట్టి మరీ బయటకు వచ్చారు. రాజకీయాల్లో తీరిక లేని కారణంగా ఫ్యామిలీ బిజినెస్ అయిన విద్యా సంస్థల అభివృద్ధిపై దృష్టి పెట్టలేకపోయానని సన్నిహితులతో చెబుతూ వచ్చారు. దీంతో ఎన్నికలు సమీపించే వరకు ఆయన అదే స్టాండ్‌లో ఉంటారని అంతా భావించారు. కానీ? అవంతి మాత్రం అంతర్గతంగా కూటమి పార్టీలతో సఖ్యత కోసం ప్రయత్నిస్తున్నారట. ఆ దిశగా టీడీపీ, బీజేపీ పెద్దలకు దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉన్నట్టు చాలాకాలం ప్రచారం జరిగింది. అయితే, తనకు పొలిటికల్ విక్టరీని పరిచయం చేసిన చిరంజీవి ఫ్యామిలీతో ఉన్న పరిచయాల కారణంగా జనసేన వైపు మొగ్గు చూపవచ్చని అంటున్నారు. ఇందుకు రెండు కారణాలను కూడా చెబుతున్నారు కొందరు. ఒకటి నియోజకవర్గ పునర్విభజన కాగా? రెండోది పోటీకి అనువైన స్థానం ఎంపిక. అలాగే? మరోసారి ఎంపీగా పోటీ చేసే అవకాశం వస్తే బాగుండునని కూడా ఆశిస్తున్నారట. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే? భీమిలి రెండు సెగ్మెంట్స్ అవుతుందని అంటున్నారు. వాటిలోని ఒక సీటులో తాను పోటీ చేసే ఛాన్స్ వస్తుందన్నది అవంతి లెక్క అట. అలాగే అనకాపల్లి జిల్లా పరిధిలో కాపు ఓట్ బ్యాంక్ ఎక్కువగా ఉన్న నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకోవాలన్నది ఆయన సెకండ్ ఆప్షన్‌గా తెలుస్తోంది. ప్రస్తుతం తాను రాజకీయంగా న్యూట్రల్ అని బయటికి స్టేట్మెంట్ ఇస్తున్నా? లేటెస్ట్‌గా తన మనసులో మాటను సన్నిహితుల దగ్గర బయటపెడుతున్నారట. దాన్నిబట్టి చూస్తే?జనసేన వైపు అడుగులేయడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వచ్చే ఎన్నికల్లో జనసేన ఎక్కువ సీట్లు తీసుకుని పోటీ చేస్తుందన్న అభిప్రాయమైతే చాలా మందిలో ఉంది. దాంతో గ్లాస్ పట్టుకుంటే సేఫ్‌గా ఉంటామని మాజీ మంత్రి అనుకుంటున్నట్టు సమాచారం. అలాగే? జనసేన అధిష్టానానికి కూడా మొదట్లో అవంతి మీద ఉన్న అభిప్రాయం మారినట్టు తెలుస్తోంది.

బలమైన నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారు ఆ పార్టీ పెద్దలు. ఇటువంటి తరుణంలో అవంతి ఎంట్రీకి అడ్డంకులు ఉండకపోవచ్చని, చాలా కాలంగా జరుగుతున్న ప్రచారం నిజం అయ్యే అవకాశాలే ఎక్కువంటూ పార్టీ వర్గాలు కూడా అంతర్గతంగా మాట్లాడుకుంటున్నాయి.

## షాద్ నగర్ లో ఫుల్ డిమాండ్

రంగారెడ్డి, జూన్ 24, హైదరాబాద్ దక్షిణ ప్రాంత రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో షాద్ నగర్ అకస్మాత్తుగా హాట్ టాపిక్‌గా మారింది. రీజినల్ రింగ్ రోడ్ సౌత్ పార్ట్ కనెక్టివిటీకి తోడు, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుకు ఇది అత్యంత సమీపంలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. ఈ రెండు భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పుణ్యమా అని గత కొంతకాలంగా స్తబ్దంగా ఉన్న షాద్ నగర్ పరిసరాల్లో ఓపెన్ ప్లాట్ల వ్యాపారం మళ్లీ అనూహ్యంగా పుంజుకుంటోంది. లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్‌కు ఇది గోల్డెన్ జోన్ గా భావిస్తున్నారు.ముచ్చర్ల పరిసరాల్లో నిర్మించతలపెట్టిన ఫ్యూచర్ సిటీలో రాబోయే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ , డిజిటల్ హెల్త్ సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి మెగా ప్రాజెక్టుల వల్ల దక్షిణ హైదరాబాద్ రూపురేఖలు మారబోతున్నాయి. ఈ డెవలప్‌మెంట్ జోన్‌కు షాద్ నగర్ ఒక కనెక్టింగ్ గేట్‌వేలా మారుతోంది. ఇక్కడ స్థిరాస్తి కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఐటీ, ఫార్మా, పరిశ్రమల రంగాల్లో రాబోయే ఉపాధి అవకాశాల వల్ల భూముల ధరలకు తిరుగుండదనే అంచనాలు మార్కెట్‌లో వ్యక్తమవుతున్నాయి. దీంతో ఐటీ కారిడార్‌తో పోలిస్తే సామాన్యులకు, మధ్యతరగతి వర్గాలకు సైతం అందుబాటు ధరల్లో ప్లాట్లు దొరికే ఏకైక ప్రాంతం ఇదే కావడంతో కొనుగోలుదారులు ఇటువైపు క్యూ కడుతున్నారు.నేషనల్ హైవే-44 హైదరాబాద్-బెంగళూరు బైపాస్ పై ఉన్న షాద్ నగర్‌కు రీజినల్ రింగ్ రోడ్ అదనపు బూస్ట్‌గా నిలవనుంది. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ ఖరారు కావడం, బడ్జెట్ కేటాయింపులపై స్పష్టత రావడంతో చుట్టుపక్కల ఉన్న సాగుభూములు అకస్మాత్తుగా వెంచర్లుగా మారుతున్నాయి. ఈ అంతర్గత అనుసంధానత వల్ల నగరంలోని ఏ మూలకైనా, విమానాశ్రయానికైనా నిమిషాల వ్యవధిలో చేరుకునే అవకాశం ఉండటంతో ల్యాండ్ వాల్యూస్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రముఖ వెంచర్ డెవలపర్లు గ్రీన్ ఫీల్డ్ ప్లాట్లు, గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్లను డీటీసీపీ అనుమతులతో శరవేగంగా మార్కెట్లోకి తెస్తున్నారు.ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ ప్రకారం.. షాద్ నగర్, జడ్చర్ల, బాలానగర్ , కొత్తూరు రూట్లలో ఓపెన్ ప్లాట్ల కొనుగోలు కోసం వారాంతాల్లో సైట్ విజిట్‌లు భారీగా పెరిగాయి. షార్ట్ టర్మ్ లాభాల కంటే, ఐదు నుంచి ఎనిమిదేళ్ల లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌తో వచ్చే వారికి ఇది అత్యంత సురక్షితమైన మరియు లాభదాయకమైన ప్రాంతమని క్రెడాయ్ ప్రతినిధులు సైతం విశ్లేషిస్తున్నారు. ఫ్యూచర్ సిటీ శంకుస్థాపన పనులు క్షేత్రస్థాయిలో ఊపందుకుంటే, ఇక్కడి ప్లాట్ల ధరలు ఊహించని రీతిలో డబుల్ అయ్యే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

ముంబై, జూన్ 24, ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం యావత్ ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసింది. చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడడంతో ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరి, ఇంధన, వాణిజ్య సంక్షోభం తలెత్తేలా కనిపించింది. కానీ తాజాగా అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన శాంతి ఒప్పందంతో చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెండ్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు ప77.39 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతుంటే.. డబ్ల్యూటీఐ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు ప73.57 వద్ద ట్రేడ్ అవుతోంది.అయితే ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో, ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు అవసరానికి మించి పెరిగిపోతాయని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో ప్రపంచ చమురు సరఫరా, డిమాండ్ కంటే చాలా వేగంగా పెరుగుతుందని, తద్వారా 2027 నాటికి చమురు మిగులు ఏర్పడుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ పేర్కొంది. పశ్చిమ ఆసియాలో జరిగిన యుద్ధం కారణంగా రోజుకు 14 మిలియన్ బ్యారెళ్ల (ఎజూట) చమురు ఉత్పత్తి నిలిచిపోయిందని ఎఇం అంచనా వేసింది.క్రిస్టల్ ఎనర్జీ గ్లోబల్ అడ్వైజర్ క్రిస్టాఫ్ రూహ్లా అభిప్రాయం ప్రకారం.. 2027 నాటికి ప్రపంచ సరఫరా, డిమాండ్ కంటే రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 60 డాలర్ల కంటే కిందకు పడిపోయే అవకాశం ఉంది. దీని ప్రభావంతో భారత్‌లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని గేట్‌వే హౌస్‌లో ఎనర్జీ, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కనెక్టివిటీ సీనియర్ ఫెలో అమిత్ భండారీ తెలిపారు. అయితే ఈ తగ్గదల అనేది తక్షణమే ఉండకోవచ్చని.. దానికి దాదాపు 5-6 నెలల సమయం పడుతుందన్నారు.అంతేకాదు రాబోయే రోజుల్లో ప్రపంచ ఇంధన మార్కెట్లలో భారీ మార్పులు రాబోతున్నాయని నిపుణులు అంటున్నారు. 2027 నాటికి ప్రపంచ చమురు సరఫరా రోజుకు సుమారు 8 మిలియన్ బ్యారెళ్లు పెరుగుతుందని, కానీ డిమాండ్ కేవలం 2 మిలియన్ బ్యారెళ్లు మాత్రమే ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీని వల్ల ప్రపంచ మార్కెట్‌లో భారీ ఎత్తున చమురు మిగులు ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇది ప్రపంచ దేశాలకు ఎంతగానో ఉపశమనాన్ని కలిగిస్తోందని.. ఇది ధరలను తగ్గించడమే కాకుండా.. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఏర్పడి కొరతను ఫుల్‌ఫిల్ చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు.అమెరికా-ఇరాన్ ఒప్పందం ఇలాగే కొనసాగితే గల్ఫ్ దేశాల నుండి చమురు ఎగుమతులు క్రమంగా పుంజుకుంటాయని ఎఇం భావిస్తోంది. శాశ్వత ఒప్పందం కుదిరి, ఇరాన్ ఎగుమతులపై ఆంక్షలు తొలగిపోతే, మరింత ముడి చమురు అంతర్జాతీయ మార్కెట్లలోకి వస్తుంది. ఇది సరఫరాను మరింత మెరుగుపరిచి, చమురు ధరలపై ఉన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొంది

# కూరలకు గాయాలు...

హైదరాబాద్, జూన్ 24, ఎల్‌నినో ఎఫెక్ట్‌తో తెలంగాణలో కూరగాయల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణంగా జూన్ నెలలో కురవాల్సిన వర్షాలు ఈసారి జాడ లేకపోవడంతో కూరగాయల సాగు తీవ్రంగా దెబ్బతింటోంది. నీటి కొరత, పెరిగిన సాగు ఖర్చులు, తగ్గిన దిగుబడి అంతా కలిపి కూరగాయల భోజనం చేయాలంటే సామాన్యుడి జేబు ఖాళీ అవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణలో కూరగాయల దిగుబడి గణనీయంగా పడిపోయింది. చిక్కుడు, టమాటా, బీన్స్, క్యాబేజీ లాంటి కూరగాయల ఉత్పత్తి తగ్గిపోయింది. వర్షాభావంతో చిక్కుడు పంటలు ఎండిపోతుండగా, టమాటా దిగుబడి కూడా పూర్తిగా పడిపోయింది. మొన్నటి వరకు హోల్‌సేల్ మార్కెట్‌లో 50 నుంచి 60 రూపాయల మధ్య ఉన్న టమాటా, ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి వస్తే తప్ప హైదరాబాద్ మార్కెట్‌లో దొరకని పరిస్థితి ఏర్పడింది. బీన్స్ రైతు బజార్లోనే కిలో 100 రూపాయలు ఉండగా, రిటైల్ మార్కెట్‌లో 150 నుంచి 180 రూపాయల వరకు అమ్ముడవుతోంది. చిక్కుడుకాయ కూడా రైతు బజార్లో 70 నుంచి 80 రూపాయలు ఉండగా, బయట మార్కెట్‌లో 150 రూపాయల వరకూ పలుకుతోంది.రైతు బజార్లలో సరుకు లేకపోవడంతో మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి అవుతున్నాయి. బోర్ నీళ్లనే వర్షం మాదిరిగా స్ప్రే చేస్తూ పంటలను బతికించే ప్రయత్నం చేస్తున్నామని రైతులు చెబుతున్నారు.ఎల్‌నినో పరిస్థితులు వస్తాయని ఆరు నెలల కిందటే హెచ్చరికలు వచ్చాయని, అందుకే పంటల మార్పిడిపై దృష్టి పెట్టామని రైతులు చెబుతున్నారు. వేసిన పంటలు కూడా మొలకెత్తే పరిస్థితి లేదంటున్నారు.ఒకప్పుడు తెలంగాణలో 5 లక్షల 52,000 ఎకరాల్లో పండిన కూరగాయలు 2025 సంవత్సరానికి 50,000 ఎకరాలకు పడిపోయింది. హైదరాబాద్ చుట్టుపక్కల గ్రామాలు ఒకప్పుడు హార్టికల్చర్‌కు కేంద్రంగా ఉండేవి. కానీ రియల్ ఎస్టేట్ విస్తరణతో కూరగాయల సాగు క్రమంగా తగ్గిపోయిందని రైతు కమిషన్ సభ్యులు చెబుతున్నారు..ప్రభుత్వం కూడా కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించిందని అంటున్నారు. యాచారం మండలంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన కూరగాయల సాగు విస్తీర్ణం మూడు రెట్లు పెరిగినట్లు రైతు కమిషన్ మెంబర్లు చెబుతున్నారు.ఎల్‌నినో పరిస్థితులతో.. దిగుబడి తగ్గడంతో పాటు.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూరగాయల దిగుమతులు తగ్గి.. కొరత తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. రాబోయే రెండు మూడు నెలల్లో కూరగాయల ధరలు మరింత భగ్గుమనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## కాక్రోచ్ పార్టీకి కోట్ల నిధులెలా వస్తున్నాయి...

హైదరాబాద్, జూన్ 24, పగలేమో నిరసనలు చేస్తున్నారు. రాత్రి ఏమో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ప్రతి ప్రాంతంలోనూ నిరసన చేపట్టే ముందు హంగామా చేస్తున్నారు. ఇండిపెండెంట్ ఉద్యమాలు అని చెబుతూనే.. లగ్జరీ లెవెల్ లో నిరసనలు చేపడుతున్నారు. వాస్తవానికి ఇదంతా ఎలా జరుగుతోంది.. ఈ ఖర్చు మొత్తం ఎవరి భరిస్తున్నారు.. అభిజిత్ ఒక పిలుపు ఇవ్వగానే ఒక వర్గానికి సంబంధించిన మేధావులు ఎందుకు వస్తున్నారు.. వారంతా ఏం చేస్తున్నారు.. దీనిని ఎవరు నడిపిస్తున్నారు.. ఇప్పుడు ఇవే ప్రశ్నలు కొంతమంది పాత్రికేయులకు కలిగాయి. వారు ఇన్వెస్టిగేషన్ జర్నలిజం చేస్తే దారుణమైన నిజాలు వెలుగు చూశాయి.అప్పట్లో రైతు చట్టాలను కేంద్రం తీసుకొచ్చినప్పుడు టూల్ కిట్ ఉద్యమం జరిగింది. ఈ ఉద్యమానికి మనదేశంలో చాలామంది సపోర్ట్ చేశారు. అందులో కమ్యూనిస్టు పార్టీలకు చెందినవారు ఎక్కువగా ఉన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ఆకస్మాత్తుగా ఖలిస్తాన్ నినాదం పుట్టింది. ఆ తర్వాత ఢిల్లీలో ఎర్రకోట మీద జాతీయ జెండాకు బదులుగా వేర్పాటు వాదులు తమ జెండాను ఎగరవేశారు. దీంతో వారి ఎజెండా క్లియర్గా కనిపించింది.ఇప్పుడు కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో కూడా కొంతమంది పాత్రికేయులు లోతుగా దర్యాప్తు చేస్తే అసలు విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఇదంతా కూడా కార్పొరేట్ టూల్ కిట్ మాదిరిగానే ఉంది.. ముఖ్యంగా కాక్రోచ్ జనతా పార్టీ వెబ్సైట్.. ఇతర సోషల్ మీడియా ఖాతాలు పనిచేయడం లేదు. ఆయనప్పటికీ వాటి సంబంధించిన డిజిటల్ వ్యవహారాలలో ఫుట్ ప్రింట్లు ఎప్పటికప్పుడు క్లియర్ చేసి కనిపిస్తున్నాయి.. పైగా నిరసనలు చేపడుతున్నప్పుడు దేశవ్యాప్తంగా నీట్ పరీక్షకు దరఖాస్తు చేసిన వారందరికీ సందేశాలు వెళుతున్నాయి. కాక్రోచ్ జనతా పార్టీ చేపడుతున్న నిరసనలో పాల్గొనాలని పిలుపులు వెళ్తున్నాయి. లక్షల మంది విద్యార్థులకు అలా సందేశాలు వెళ్లడం వెనక ఎగ్జామ్ జీట్ ఆప్స్ వాడుతున్నట్టు తెలుస్తోంది. డేటా హార్వెస్టింగ్ కూడా చేపడుతున్నట్టు సమాచారం. ఇదంతా అంతా సులువైన వ్యవహారం కాదు. దీని వెనక పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలు.. పేరుపొందిన హ్యాకర్లు పనిచేస్తూ ఉంటారు. బొద్దింకల ఉద్యమానికి వీరంతా ఎందుకు సపోర్ట్ చేస్తున్నట్టు.. ఎన్ని కోట్ల ఖర్చు ఎందుకు పెడుతున్నట్టు.. అదే ఆందోళన కలిగిస్తోంది.పైగా కాక్రోచ్ జనతా పార్టీకి అనుబంధంగా ఉన్న కొన్ని వెబ్సైట్లో సోలానా బిట్ కాయిన్ గేట్ వే లు కనిపిస్తున్నాయి. ఇవి మనీలాండరింగ్ వ్యవహారాలలో కీలకంగా ఉంటాయి. ఎందుకంటే వీటి ద్వారా సులభంగా నల్లధనాన్ని తెల్లగా మార్చవచ్చు. మనదేశంలో ప్రభుత్వ బ్యాంకుల సర్వర్లు ఒప్పుకోనప్పటికీ.. ఎప్పటికప్పుడు హ్యాకర్లు డొమైన్ లు మార్చుతున్నారు. ఇలా వందల కోట్ల డబ్బు ఖర్చు పెట్టడం.. తెర వెనుక కార్పొరేట్ వ్యక్తులు ఉండడం.. ఈ ఉద్యమంలో కొంతమందిని భాగస్వాములు చేయడం చూస్తుంటే దేశాన్ని అస్థిరపరిచే కుట్ర పన్నినట్టు తెలుస్తోంది..నీట్ పరీక్ష నిర్వహణ దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. ఇందులో చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న విషయం కూడా తెలిసిందే. ఈ వ్యవహారంలో దోషులను వదిలిపెట్టకూడదు. వారిపై చర్యలు తీసుకోవాల్సిందే. కానీ, నీట్ లో లోపాలను సాకుగా చూపించి కొంతమంది కృత్రిమ ఉద్యమాలు సృష్టించి.. దేశంలో అస్థిరత సృష్టించే పనులు చేపడితే మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు. ఎందుకంటే ఈ దేశం అందరిది. ఈ దేశంలో ఏవైనా దారుణాలు జరిగితే బాధపడేది కూడా అందరే.

## అయోధ్య రామాలయ కానుకల లెక్కింపు ప్రక్రియలో మార్పులు

లక్నో అయోధ్య రామాలయ హుండీ లెక్కింపు విధానం లో అధికారులు పలు మార్పులు చేసారు. విరాళాల చోరీ ఆరోపణలతో నిబంధనలు కఠినతరం చేసారు.లెక్కింపు సిబ్బందికి జేబులు లేని ప్రత్యేక దుస్తులు ధరించాలి. లెక్కింపు హాల్లోకి మొబైల్స్, బ్యాగులు, పర్సులు, వ్యక్తిగత వస్తువులు తీసుకెళ్లడంపై నిషేధం విధించారు. కౌంటింగ్ రూమ్లో నిఘా కెమెరాల సంఖ్యను పెంచారు.

# షాద్‌నగర్ నియోజకవర్గానికి 27 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు

**ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.5.40 కోట్లతో నిర్మాణాలకు పరిపాలన అనుమతి**

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి**

**ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున వ్యయం 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ పనులు ప్రారంభం**

**రూ.2కోట్లతో సీసీ రోడ్ల మంజూరు సర్పంచులు బాధ్యతాయుతంగా పనులు చేపట్టండి**

**షాద్‌నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ స్పష్టీకరణ**

రంగారెడ్డి షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో 27 కొత్త గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పరిపాలన అనుమతి మంజూరు చేశారనీ షాద్‌నగర్‌ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" వెల్లడించారు. బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద ఈ పనులు చేపట్టనున్నట్టు ఆయన వెల్లడించారు. జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ సమర్పించిన సాధ్యాసాధ్యాల నివేదిక, అంచనా వ్యయాల ఆధారంగా మొత్తం రూ.5.40 కోట్ల వ్యయంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఈ నిర్మాణాలు చేపట్టేందుకు ఉత్తర్వులు జారీ చేశారనీ ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వార్షిక మాస్టర్ సర్క్యులర్ 2024-25 ప్రకారం అనుమతించదగిన పనిగా పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధుల మేరకు దశలవారీగా పనులు చేపట్టనున్నారు. మొదటి విడతలో చౌదర్‌గూడ మండలంలోని చౌదర్‌గూడ, పెద్దాపూర్ గ్రామాలు, ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి తలా రూ.20 లక్షల చొప్పున అంచనా వ్యయాన్ని ఆమోదించారు. ఈ నిర్ణయంతో గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామీణ పరిపాలన మరింత బలోపేతం కానుందని అధికారులు తెలిపారు. గత ప్రభుత్వం గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి పరిపాలన అంశాలను గాలికి వదిలేసారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గ్రామపంచాయతీల మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.

మంజూరైన గ్రామ పంచాయతీలు

ఫరూక్ నగర్ మండలంలో దొంతికుంట తండా, కిరాయి గుట్ట తండా, ముందూరి రాయి, నేరెళ్ల చెరువు, పీర్లగూడ, పులిచెర్లకుంట, రామేశ్వరం, రంగంపల్లి, శేరిగూడ, వెంకన్నగూడ తాండ, అయ్యవారిపల్లి, చౌదర్‌గూడ మండలంలో చౌదర్‌గూడ, పీర్జాపూర్, కేశంపేట్ మండలంఅల్వాల్, దత్తాయిపల్లికేశంపేట్, సంతాపూర్‌తుర్పుగడ్డ, దేవునిగూడకొందుర్గు మండలంలో చెర్కుపల్లి, ముట్పూర్,అయోధ్యపూర్ (టి), శ్రీరంగాపూర్, తంగెళ్లపల్లి,కొత్తూరు మండలంలో కోడిచెర్ల తండా, వైఎం తండానందిగామ మండలంతాళ్ళ గూడ ఈ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలనా సేవలు మరింత మెరుగుపడటంతో పాటు, ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ సేవలు అందుబాటులోకి రానున్నాయనీ, స్థానిక సంస్థల బలోపేతానికి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఈ భవనాలు దోహదపడనున్నాయని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో మరో రెండు కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్ల పనులు త్వరలో చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు నిధుల వినియోగం భవనాల నిర్మాణం తదితరు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా మసులుకోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు

# బరి తెగిస్తున్న మైనింగ్ మాఫియా

కరీంనగర్, జూన్ 24, తెలంగాణలో మైనింగ్, రవాణా మాఫియా ఏ స్థాయికి తెగబడిందో అద్దం పట్టేలా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అత్యంత దారుణమైన ఘోరం చోటుచేసుకుంది. జిల్లా రవాణా అధికారి ఎం. వెంకన్న సోమవారం తెల్లవారుజామున చేల్పూర్ పరిసరాల్లో విధి నిర్వహణలో ఉండగా, బొగ్గు లోడ్‌తో వేగంగా దూసుకొచ్చిన ఒక లారీ ఆయనపై నుంచి దూసుకెళ్లింది. ఆర్‌టీఓ ఆఫీస్ సమీపంలో అక్రమ రవాణా, ఓవర్‌లోడింగ్ తనిఖీలు చేస్తున్న క్రమంలోనే ఈ ప్రమాదం జరగడం, ఘటనా స్థలంలోనే ఆయన ప్రాణాలు కోల్పోవడం రవాణా శాఖతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అందర్నీ షాక్‌కు గురి చేసింది. అయితే, ఇది కేవలం యాదృచ్ఛికంగా జరిగిన ప్రమాదమా? లేక కావాలనే జరిపిన హత్యా అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన వెనుక బొగ్గు అక్రమ రవాణా మాఫియా హస్తం ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. భూపాలపల్లి ప్రాంతంలో ఓవర్‌లోడింగ్ లారీలపై గత కొంతకాలంగా రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. డీటీఓ వెంకన్న లారీలను ఆపేందుకు ప్రయత్నించినప్పుడు, డ్రైవర్ లారీని ఆపకుండా నేరుగా ఆయనపైకే పోనిచ్చాడని ప్రత్యక్ష సాక్షుల సమాచారం. సాధారణంగా అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు వాహనాలను నెమ్మదించాల్సింది పోయి, ఏకంగా ఒక జిల్లా స్థాయి అధికారిని తొక్కుకుంటూ వెళ్లడం వెనుక పెద్ద కుట్ర కోణం దాగి ఉందనే అనుమానాలకు బలం చేకూరుస్తోంది. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి తమ దందా సాగించుకోవాలనే ప్లాన్‌లో భాగమేనా అనే దిశగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘోర ఉదంతాన్ని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. డీటీఓ వెంకన్న మృతిపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని రవాణా శాఖ ఉన్నతాధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్‌ను ప్రత్యేక విచారణ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రమాదం జరిగిన తీరు, లారీ ఎక్కడి నుంచి వస్తోంది, ఎవరికి చెందింది, డ్రైవర్ వెనుక ఎవరైనా ఉన్నారా? అనే పూర్తి వివరాలపై ఆయన క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. రహదారులపై అర్ధరాత్రి, తెల్లవారుజామున తనిఖీలు నిర్వహించే ఫీల్డ్ అధికారుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందనే ఆవేదన సిబ్బందిలో వ్యక్తమవుతోంది. విచారణ అధికారి ఇచ్చే నివేదిక ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ పనుల్లో ఉండే అధికారుల రక్షణ కోసం ప్రభుత్వం సరికొత్త భద్రతా ప్రోటోకాల్స్‌ను తీసుకురానుంది. రాత్రి వేళల్లో తనిఖీలు చేసేటప్పుడు ఎలాంటి రక్షణ పరికరాలు వాడాలి, ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, పోలీసు బందోబస్తు ఎలా ఉండాలనే అంశాలపై ఒక ప్రత్యేక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ( ను ఖరారు చేయనున్నారు. నిజాయితీగా పనిచేసే ఒక ఉన్నతాధికారి విధి నిర్వహణలోనే ప్రాణాలు కోల్పోవడం వ్యవస్థను ఆలోచింపజేస్తోంది. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తేనే అసలు నిజాలు బయటకు రానున్నాయి. మైనింగ్, రవాణా మాఫియాల అండ చూసుకునే డ్రైవర్ ఈ సాహసానికి ఒడిగట్టాడా అనేది తేలాల్సి ఉంది.

# అక్రమంగా మట్టి తరలింపు

మెదక్, జూన్ 24, సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలో అనుమతుల పేరుతో అక్రమ మట్టి రవాణా, ఇటుక బట్టీల నిర్వహణపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణ రంగం విస్తరించడంతో ఇటుకల డిమాండ్ పెరిగింది. దీంతో మండలంలోని పలు ప్రాంతాల్లో అనుమతిలేని ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. అయితే కొన్ని ఇటుక బట్టీలు నిబంధనలు పాటించకుండా నిర్వహించబడుతు న్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుకల తయారీ కోసం చెరువులు, కుంటలు, వ్యవసాయ భూముల నుంచి నల్లమట్టిని అక్రమంగా తవ్వి బట్టీలకు తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో భూసారం తగ్గిపోవడంతో పాటు వ్యవసాయ భూములు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. బట్టీల నుంచి వెలువడే పొగ, ధూళి కారణంగా గాలి కాలుష్యం పెరిగి ప్రజలు శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతుల పేరుతో పంట పొలాలకు అవసరమని అనుమతులు పొందిన కొందరు వ్యక్తులు ఆ మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ నాయకుల అండదండలతో కొందరు రాత్రింబవళ్లు చెరువుల నుంచి నల్లమట్టి తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. పర్యావరణ నిపుణులు కూడా ఇటుక బట్టీల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచిస్తున్నారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై అధికారులు తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటుక బట్టీలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. చెరువులు, కుంటలు, సొంత పట్టా భూముల్లో మట్టి తవ్వకాల కోసం ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అనుమతులు తీసుకోవాలి. రైతుల పేరుతో అనుమతులు పొంది ఇటుక బట్టీలకు మట్టి తరలించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. త్వరలో ప్రత్యేక విచారణ నిర్వహించి అనుమతులు లేని ఇటుక బట్టీలను సీజ్ చేస్తా. రైతుల పేరుతో అనుమతులు పొంది ఇటుక బట్టీలకు మట్టి తరలించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అనుమతుల్లో పేర్కొన్న ట్రాక్టర్లనే మట్టి రవాణాకు ఉపయోగించాలని, ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలి. అనుమతి లేకుండా చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి తవ్వకాలు జరిపితే కేసులు నమోదు చేస్తాం. అనుమతులు లేకుండా చెరువులు, కుంటలు లేదా ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు నిర్వహిస్తే సంబంధిత ట్రాక్టర్లు, జేసీబీలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం. మట్టి తవ్వకాలు, రవాణా కోసం రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్ శాఖల అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. అక్రమం గా నల్లమట్టి లేదా మొరం రవాణా చేస్తూ పట్టుబడితే వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# భోపాల్ ఎఫెక్ట్... ప్రక్షాళనకు సిద్ధమైన ఏఐసీసీ

హైదరాబాద్, జూన్ 24,మధ్యప్రదేశ్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ అనూహ్యంగా తిరస్కరణకు గురికావడం.. ఇప్పుడు జాతీయ రాజకీయాలతో పాటు తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక పాత కేసుకు సంబంధించిన సమాచారాన్ని నామినేషన్ అఫిడవిట్‌లో దాచారనే నెపంతో ఆమె ఫామ్‌ను తిరస్కరించడం, దీనిపై సుప్రీంకోర్టు కూడా జోక్యానికి నిరాకరించడం కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద షాక్. అయితే, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఈ పొలిటికల్ డ్రామా వెనుక.. తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన కొందరు కోవర్టుల హస్తం ఉందనే సమాచారం వెలుగులోకి రావడం ఇప్పుడు రాహుల్ గాంధీ ఆగ్రహానికి కారణమైంది. రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకస్తురాలైన మీనాక్షి నటరాజన్‌ను మధ్యప్రదేశ్ నుండి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ హైకమాండ్ భావించింది. అయితే, ఆమె నామినేషన్‌పై బీజేపీ అభ్యర్థి మహేష్ కేవట్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. తెలంగాణలోని హైదరాబాద్ కోర్టులో ఉన్న ఒక ప్రైవేట్ కంప్లైంట్ వివరాలను అఫిడవిట్‌లో దాచారని రిటర్నింగ్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో జూన్ 9న ఆమె నామినేషన్ తిరస్కరణకు గురైంది. అయితే, అసలు మధ్యప్రదేశ్‌లో ఉన్న బీజేపీ నేతలకు.. తెలంగాణ కోర్టులో మీనాక్షి నటరాజన్‌పై ఆమె ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా ఉన్న కాలానికి సంబంధించి ఉన్న కేసు వివరాలు, నోటీసుల కాపీలు ఎలా దొరికాయనే దానిపై దర్యాప్తు చేయగా షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీజేపీ సీనియర్ మంత్రి కైలాష్ విజయవర్గీయ సైతం కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాల వల్లే తెలంగాణ నుండి సమాచారం లీక్ అయింది అని వ్యాఖ్యానించడం కాంగ్రెస్ అనుమానాలకు బలమిచ్చింది. మీనాక్షి నటరాజన్ తెలంగాణ ఇన్‌చార్జ్‌గా వచ్చిన తర్వాత పార్టీలోని కొందరు సీనియర్ల ఏకపక్ష నిర్ణయాలకు, గ్రూపు రాజకీయాలకు అడ్డుకట్ట వేశారు. ఈ క్రమంలో ఆమెపై కక్ష పెంచుకున్న తెలంగాణ కాంగ్రెస్‌కు చెందిన ఒక గ్రూపు.. ఆమెను రాజ్యసభకు వెళ్లకుండా దెబ్బతీయడానికి, హైదరాబాద్ కోర్టు డాక్యుమెంట్లను నేరుగా మధ్యప్రదేశ్ బీజేపీ నేతలకు చేరవేసి కోవర్టు రాజకీయం నడిపినట్లు ఏఐసీసీ వర్గాలు గుర్తించాయి. ఈ ద్రోహంపై రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో.. ఏఐసీసీ తక్షణమే ఒక అంతర్గత విచారణ కమిటీని నియమించింది. సోషల్ మీడియా, అంతర్గత నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఈ కమిటీ ప్రాథమిక విచారణను పూర్తి చేసింది. తెలంగాణకు చెందిన ఒక కీలకమైన ఫస్ట్-టైమ్ ఎమ్మెల్యే ఈ డాక్యుమెంట్ల లీకేజీలో ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు కమిటీ నిర్ధారించినట్లు సమాచారం. పార్టీలో ఉంటూ ప్రత్యర్థి పార్టీకి సమాచారం అందించి, ఏకంగా ఏఐసీసీ ఇన్‌చార్జ్ నామినేషన్‌నే కొంపముంచిన సదరు ఎమ్మెల్యే వ్యవహారంపై హైకమాండ్ కఠిన చర్యలకు సిద్ధమవుతోంది. మీనాక్షి నటరాజన్ ఇష్యూలో సదరు ఫస్ట్-టైమ్ ఎమ్మెల్యేతో పాటు.. ఆయన వెనుక ఉండి నడిపించిన ఒక సీనియర్ నేతపై కూడా అధిష్ఠానం నజర్ పెట్టింది. ఈ కుట్ర వల్ల కాంగ్రెస్ ఒక విలువైన రాజ్యసభ స్థానాన్ని చేజేతులా కోల్పోవాల్సి వచ్చింది. దీనికి బాధ్యుడిగా తేలిన ఆ ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయడమా లేక షోకాజ్ నోటీసులు ఇచ్చి పక్కన పెట్టడమా అనే దానిపై కసరత్తు జరుగుతోంది. కేవలం ఆ ఒక్క ఎమ్మెల్యే మాత్రమే కాకుండా, తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో విమర్శలు ఎదుర్కొంటున్న మరికొందరు నేతలను కూడా పదవుల నుండి తొలగించే అవకాశం ఉందని, త్వరలోనే తెలంగాణ కాంగ్రెస్‌లో భారీ ప్రక్షాళన ఖాయమని పొలిటికల్ సర్కిల్స్‌లో ప్రచారం సాగుతోంది. ఇలాంటి కోవర్టు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు శాశ్వతంగా చరమగీతం పాడాలని రాహుల్ గాంధీ గట్టిగా భావిస్తున్నారు.

పార్టీ లైన్ దాటిన వారు ఎంతటి వారైనా సరే.. సహించేది లేదనే బలమైన సంకేతాన్ని ఇవ్వడమే రాహుల్ గాంధీ ముఖ్య ఉద్దేశం. తెలంగాణలో పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, అంతర్గత కుమ్ములాటలు జాతీయ స్థాయిలో పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని ఆయన అసంతృప్తితో ఉన్నారు.

మీనాక్షి నటరాజన్ వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేతకు జరిగిన ఈ అన్యాయంపై కఠినంగా వ్యవహరించకపోతే క్యాడర్‌లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని, అందుకే ఈసారి ప్రక్షాళన సమూలంగా, కఠినంగా ఉండబోతోందని భావిస్తున్నారు.

# అదిలాబాద్ ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్

అదిలాబాద్, జూన్ 24, వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా సరికొత్త పుంతలు తొక్కబోతోంది. జిల్లా అభివృద్ధికి గేట్‌వేగా మారనున్న అదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అడ్డంకులు తొలిగిపోయాయని, త్వరలోనే దీనికి శంకుస్థాపన జరగనుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అధికారికంగా ప్రకటించారు. ఢిల్లీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారుల మధ్య జరిగిన ముఖాముఖి భేటీలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుపై అత్యంత కీలకమైన అవగాహన కుదిరిందని, దీంతో జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం కాబోతోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయ ఏర్పాటుపై ఉన్న అన్ని అనుమానాలకు ఈ ఢిల్లీ సమావేశం తెరదించిందని ఎమ్మెల్యే వివరించారు. ఎయిర్‌పోర్ట్ కోసం ఇప్పటికే గుర్తించిన 1,880 ఎకరాలకు అదనంగా, రన్‌వే విస్తరణ , భద్రతా ప్రమాణాల దృష్ట్యా మరో 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించనుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కు తక్షణమే 80 ఎకరాలు కేటాయించి, అక్కడ ఆధునిక టెర్మినల్ భవనం, విమాన రాకపోకలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేయడానికి ఒప్పందం కుదిరింది. భూసేకరణ నిధుల విషయమై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి సానుకూలత వ్యక్తం చేశారని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. విమానాశ్రయ పరిధిలోని హైటెన్షన్ విద్యుత్ లైన్ల మార్పిడి కోసం రూ.340 కోట్లు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం సుమారు రూ.600 కోట్ల వ్యయానికి రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఎయిర్‌పోర్ట్ ద్వారా కేవలం ప్రయాణికుల రాకపోకలే కాకుండా, భారీ స్థాయిలో కార్గో సేవలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీనివల్ల ఆదిలాబాద్ జిల్లాలో ఉత్పత్తయ్యే వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తులను దేశ విదేశాలకు నేరుగా ఎగుమతి చేసే సువర్ణావకాశం లభిస్తుందన్నారు. అంతేకాకుండా, విమానాల నైట్ హాల్టింగ్, రిపేర్ల కోసం ప్రత్యేక హ్యాంగర్లు ఏర్పాటు చేసే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉందన్నారు. భూసేకరణ ముగిసిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డిల చేతుల మీదుగా శంకుస్థాపన చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ఎయిర్‌పోర్ట్‌తో పాటు జిల్లా యువతకు మరో భారీ తీపి కబురును ఎమ్మెల్యే పాయల్ శంకర్ అందించారు. ఆదిలాబాద్ రూరల్ మండల పరిధిలోని రామాయి?రాంపూర్ గ్రామాల మధ్య ప్రతిపాదిత 'రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ' నిర్మాణానికి అవసరమైన అన్ని రకాల అనుమతులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలోనే దీనికి కూడా శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు. రాబోయే ఒకటి నుంచి రెండేళ్ల వ్యవధిలోనే ఈ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్తి చేసి, సిమెంట్ ఉత్పత్తిని ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ భారీ పరిశ్రమ ద్వారా స్థానికంగా ఉండే సుమారు 2,000 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా , పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలికేలా అదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సున్నపురాయి నిల్వలను టెండర్ల ద్వారా మరికొన్ని సిమెంట్ పరిశ్రమలకు కేటాయించే అంశంపై కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక చర్చలు జరుపుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. జిల్లాకు ఇంతటి భారీ మేలు జరుగుతున్న తరుణంలో ప్రతిపక్షాలు అనవసర రాజకీయ విమర్శలు మానుకుని, అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని పాయల్ శంకర్ పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టులకు సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముంబైని వణికించిన కుండపోత వర్షం

ముంబాయి కుండపోత వర్షంతో దేశ ఆర్థిక రాజధాని ముంబాయి వణికింది. ముంబైతో పాటు థానే, పుణెలోనూ భారీ వర్షాలు కురవడంతో జనజీవనం అతలాకుతలం అయింది. ముంబాయి నగరంలో సియాన్ సబ్ వే పూర్తిగా నీట మునిగింది. ముంబైలో సగటున 56 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. పలు అండర్బ్రిడ్జిలు నీట మునిగాయి. రైల్వే ట్రాక్లు దెబ్బతిన్నాయి. భారీ వృక్షాలు నేలకూలాయి. వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ముంబైకి రెడ్ అలర్ట్ జారీ చేసారు.

# గిరిజన యువకుడి ఆత్మహత్య

పార్వతీపురం మన్యం గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తవలస గ్రామంలో గిరిజన యువకుడు మృతి చెందాడు. గ్రామానికి సమీపంలో జీడితోటలో కొండగొర్రి శివ చెట్టుకు ఉరివేసుకున్నాడు. గమనించిన గ్రామస్తులు శివను కురుపాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రియల్ ఎస్టేట్ లో ఓవర్ సప్లై థియరీ మిగిలిపోతున్న భారీ వెంచర్లు

హైదరాబాద్ జూన్ 24, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక సైలెంట్ క్రైసిస్ నడుస్తోంది. ఒకప్పుడు ఇండియాలోనే అత్యంత వేగంగా దూసుకుపోయిన ఈ ప్రాపర్టీ మార్కెట్, ఇప్పుడు విపరీతమైన ఓవర్‌సప్లై సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. హైదరాబాద్ లోకల్ మార్కెట్‌లో దాదాపు 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ నిపుణులు డాక్టర్ నంది రామేశ్వరరావు గారి అంచనా ప్రకారం? హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా అంతటా కలిపి లక్షల అపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి లేదా పనులు పూర్తికాక మధ్యలోనే నిలిచిపోయాయి.సోషల్ మీడియాలో కేవలం ఒక 50 వేల ఫ్లాట్లే అమ్ముడుపోకుండా ఆగిపోయాయని జరుగుతున్న ప్రచారంలో అస్సలు నిజం లేదని ఈ సంచలన నిజాలు స్పష్టం చేస్తున్నాయి. గ్రౌండ్ రియాలిటీ అంతకంటే చాలా ఘోరంగా ఉంది. అందుకే ఇండస్ట్రీ ఇన్‌సైడర్స్ ఈ పరిస్థితిని బిల్డర్లు, ఇన్వెస్టర్లు, ఏజెంట్ల పాలిట గా అభివర్ణిస్తున్నారు.ఈ తీవ్రమైన మందగమనం అటు ప్రీమియం హై-రైజ్ లగ్జరీప్రాజెక్టులనుఇటుస్టాండ్-అలోన్ మల్టీ-స్టోరీ బిల్డింగులనుసమానంగా దెబ్బతీసింది.

ది హై-రైజ్ క్లస్టర్స్ :

వెస్ట్రన్ హైదరాబాద్‌లోని మెయిన్ ఐటీ కారిడార్స్?ముఖ్యంగా కోకాపేట్, నార్సింగ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, తెల్లాపూర్ ఏరియాల్లో ఆకాశాన్నంటిన ల్యాండ్ రేట్ల వల్ల బిల్డర్లు విపరీతంగా అంతస్తుల మీద అంతస్తులు కట్టేశారు. ఒక్క కోకాపేట్ ఏరియాలోనే వేలాది హై-రైజ్ ఫ్లాట్లు ఫైనల్ స్టేజ్‌కు రాగా, ఇంకా వేల సంఖ్యలో ఫ్లాట్లు ప్లానింగ్, కన్స్ట్రక్షన్ స్టేజ్‌లో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఎకరం భూమి ధర 2019లో ?39 కోట్ల నుండి ఇటీవల ఏకంగా ?237 కోట్లకు చేరింది. పెట్టిన ఖర్చు రికవర్ చేసుకోవడానికి బిల్డర్లు భారీ హై-రైజ్ కాంప్లెక్స్‌లు కట్టక తప్పలేదు.

ది స్టాండ్-అలోన్ మార్కెట్

లగ్జరీ జోన్స్ కాకుండా బయట చూసుకుంటే? కూకట్‌పల్లి, బాచుపల్లి, నాగోల్, ఉప్పల్, పటాన్ చెరు లాంటి ఏరియాల్లో 5 నుండి 10 అంతస్తులు ఉండే వేలాది స్టాండ్-అలోన్ బిల్డింగ్స్ వెలిశాయి. ఈ ప్రాంతాల్లోని లక్షలాది 2ఃఊఐ, 3ఃఊఐ ఫ్లాట్లను కొనడానికి ఇప్పుడు జనాలు అస్సలు ముందుకు రావట్లేదు. డిమాండ్ ఈ రేంజ్‌లో ఒక్కసారిగా పడిపోవడానికి కొన్నిబలమైన జియోపొలిటికల్ మాక్రో ఎకనామిక్, మరియు లోకల్ ఫ్యాక్టర్స్ కారణమయ్యాయి:

1. టెక్ లే-ఆఫ్స్ మరియు ఇన్‌కమ్ ఇన్సెక్యూరిటీ

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్‌ను నడిపించింది ఐటీ ఉద్యోగులే . అయితే గ్లోబల్ టెక్ లే-ఆఫ్స్, కంపెనీల స్ట్రాటజీలు మారడం, మరియు ఎంట్రీ లెవెల్ పనులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (రీప్లేస్ చేయడం వల్ల ఉద్యోగ భద్రత పై అందరికీ డౌట్ వచ్చింది. ఒకప్పుడు లగ్జరీ మార్కెట్‌ను శాసించిన, భారీ శాలరీలు తీసుకునే ఐటీ ప్రొఫెషనల్స్? ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందో అనే భయంతో పెద్ద పెద్ద కొనుగోళ్లను పోస్ట్‌పోన్ చేసుకుంటున్నారు.

2. అఫోర్డబిలిటీ డిస్‌కనెక్ట్

భూమి రేట్లు విపరీతంగా పెరగడం వల్ల 2,000+ స్క్వేర్ ఫీట్లు ఉండే ప్రీమియం హై-రైజ్ అపార్ట్‌మెంట్ల ధరలు ?2 కోట్ల నుండి ?5 కోట్ల రేంజ్‌కు చేరాయి. సాధారణంగా ?2 కోట్ల నుండి ?4 కోట్ల ఫ్లాట్ కొనాలంటే? 25% డౌన్‌పేమెంట్ ( కట్టి, మిగతా దానికి హోమ్ లోన్ లు చెల్లించాలి. దీనికోసం కొనేవాడికి సంవత్సరానికి కనీసం ?50 లక్షల నుండి ?60 లక్షల ఆదాయం (నెలకి దాదాపు ?4 లక్షల శాలరీ) ఉండాలి. అంత సీన్ ఉన్న జనాలు మార్కెట్లో చాలా తగ్గిపోయారు.

3. డిస్ట్రెస్ రీసేల్స్ పెరగడం

ఈ భయం కేవలం కొత్తగా కొనేవాళ్లలోనే లేదు. 2014-2024 మధ్య మార్కెట్ పీక్స్‌లో ఉన్నప్పుడు ప్రాపర్టీస్ కొన్న వేలాది మంది ఐటీ ఎంప్లాయిస్ మరియు ఇన్వెస్టర్లు? ఇప్పుడు ఉద్యోగాలు పోయి లేదా శాలరీ కట్స్ వల్ల భారీ హోమ్ లోన్ లు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. దీనివల్ల మార్కెట్లోకి సెకండరీ “డిస్ట్రెస్ సేల్స్” (నష్టాలకైనా సరే అమ్ముకోవడం) విపరీతంగా పెరిగాయి. వీరు తక్కువ రేటుకే ఫ్లాట్లను వదిలించుకోవడానికి ట్రై చేస్తుండటం బిల్డర్ల మార్కెట్‌ను మరిన్ని తిప్పలు పెడుతోంది.

4.హైడ్రా” ఇంపాక్ట్ మరియు పాలసీ మార్పులు

కొత్త గవర్నమెంట్ వచ్చాక తెచ్చిన హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ వల్ల చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో ఉన్న అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తన రూటు మార్చడంతో ఈ పానిక్ కాస్త తగ్గినప్పటికీ? మొదట్లో వచ్చిన కూల్చివేతల భయం వల్ల జనాలు డబ్బులు పెట్టడానికి భయపడి వెనకడుగు వేశారు. లావాదేవీల ుభారీగా పడిపోయినప్పటికీ, బిల్డర్లు ఇప్పటికే భారీ ల్యాండ్ కాస్ట్స్ వల్ల చాలా తక్కువ మార్జిన్స్‌తో రన్ అవుతున్నారు. కాబట్టి రే?ట ఏమీ దారుణంగా పడిపోవు. ధరలు తగ్గించడానికి బదులు, డెవలపర్లు కస్టమర్లను ఆకర్షించడానికి డిలేడ్ ఈఎంఐ స్కీమ్స్ బంగారం, లేదా లగ్జరీ కార్ల వంటి ఆఫర్లను ఇస్తున్నారు.సొంతంగా నివసించడానికి ఇల్లు కొనాలనుకునే నిజమైన ఎండ్-యూజర్స్ కోసం డాక్టర్ రామేశ్వరరావు గారు ఒక మంచి సలహా ఇస్తున్నారు. మార్కెట్లో నెలకొన్న ఈ స్తబ్దత ఒక అరుదైన, లాభదాయకమైన అవకాశం .“గడిచిన రెండేళ్లుగా రేట్లు పెద్దగా పెరగలేదు, బిల్డర్లు కూడా బార్గెన్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మీ దగ్గర గనుక ఫైనాన్షియల్ స్టెబిలిటీ ఉంటే, ఇల్లు కొనడానికి ఇదేకరెక్ట్‌టైమ్.మళ్లీఇలాంటిఛాన్స్ రాకపోవచ్చు.” అయితే, బిల్డర్లురేరా అప్రూవల్స్ రాక ముం దేభారీడిస్కౌంట్లుఇస్తామనే “ప్రీ-లాంచ్” విషయంలోఆయనగట్టి వార్నింగ్ ఇచ్చారు. అప్రూవల్ లేని ప్రాజెక్టులపై 90% అమౌంట్ ముందే కట్టేయవద్దని బయర్లను కోరారు; ఎందుకంటే దాదాపు 80% మంది చిన్న/కొత్త బిల్డర్లు ప్రస్తుతం ప్రాజెక్టులను టైమ్‌కిడెలివరీ చేయలేక చేతులెత్తేస్తున్నారు.మీ జీవితకాల సంపాదనను ఇన్వెస్ట్ చేసే ముందు ఖచ్చితంగా బ్యాక్‌గ్రౌండ్ చెక్ చేయాలి: ఆన్‌లైన్‌లో రేరా నంబర్ వెరిఫై చేయండి, లీగల్ టైటిల్స్, ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ (ఇఅ) చెక్ చేయండి, మరియు అమ్మే వ్యక్తి/సంస్థ ఖచ్చితంగా రిజిస్టర్డ్ ల్యాండ్ ఓనర్ లేదా జాయింట్ వెంచర్ పార్టనర్ అవునో కాదో కనుక్కోండి.

## ఏసీ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం..

ఏపీ ప్రజలకు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీపికబురు చెప్పారు. ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల్ని పల్లె వెలుగు సర్వీసుల్లాగే గ్రామాలకు కూడా నడుపుతామన్నారు.ఈ ఏసీ బస్సుల్లో కూడా స్త్రీ శక్తి పథకం అమలు చేస్తారు. 2029 నాటికి మొత్తం 5,210 బస్సులు ఆర్టీసీలోకి తీసుకుంటామన్నారు.. 2031 నాటికి ఆర్టీసీలో పూర్తిగా విద్యుత్, సీఎన్‌జీ బస్సులే ఉంటాయన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం ఇప్పటి వరకు 73.62 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలతో సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉచిత బస్సు ప్రయాణలకు సంబంధించి సబ్సిడీ కింద రోజుకు రూ.8.50 కోట్లు చెల్లిస్తోందన్నారు. దివ్యాంగ శక్తి పథకానికి మంచి ఆదరణ వస్తోందని.. ఇప్పటి వరకు 38.22 లక్షల ప్రయాణాలు చేశారన్నారు. స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి పథకాల అమలు చేసిన తర్వాత బస్సుల అక్యుపెన్సీ 69 శాతం నుంచి 92 శాతానికి పెరిగిందన్నారు.కేంద్రం సహకారంతో రాష్ట్రానికి వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను మంజూరైనట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మొత్తం 8321 విద్యుత్ బస్సులను జీసీసీ (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) విధానం ద్వారా దశలవారీగా ప్రవేశపడతామన్నారు. పీఎం ఈ-బస్ సేవ పథకం కింద 750 విద్యుత్ బస్సుల్ని 11 నగరాల్లోని 12 డిపోలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ 750 బస్సులు ఆగస్టు నెల నుంచి దశల వారీగా అందుబాటులోకి వస్తాయన్నారు. కేంద్రం తిరుపతికి అదనంగా 300 ఈ-బస్సులను మంజూరు చేయగా.. టెండర్ల ప్రక్రియ మొదలైందన్నారు. కేంద్రానికి ఏపీ తరపున పూర్వోదయ పథకం కింద బస్సుల కేటాయింపు కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. ఆర్టీసీకి సంబంధించిన భూమిని, ఆర్టీసీ డిపోను ఎవరికీ అప్పగించే ఉద్దేశం లేదన్నారు. ఆర్టీసీ పరిధిలోనే ఉంటాయన్నారు మంత్రి.ఆర్టీసీలోకి తీసుకొచ్చే ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులు, కార్మిక సంఘాలు ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు రవాణాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు. జీసీసీ విధానంలో ఆర్టీసీ యాజమాన్య హక్కులు, డ్రైవర్ల నిర్వహణ, ఆదాయ నిర్వహణ, కార్యకలాపాల పర్యవేక్షణ ఆర్టీసీ ఆధీనంలోనే ఉంటాయన్నారు. ఆ ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి ప్రైవేటు భాగస్వామ్య సంస్థలకు బస్సుల నిర్వహణ, ఛార్జింగ్ పాయింట్ల మౌలిక సదుపాయాల నిర్వహణ మాత్రమే ఉంటుందన్నారు. ఈ విద్యుత్ బస్సులకు సంబంధించి ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తామన్నారు.. రాబోయే రోజుల్లో ఆర్టీసీనే ఈ సేవలను నిర్వహించేలా చేస్తామన్నారు.రాష్ట్రంలో రోడ్డు భద్రతపై నిఘా, బస్సు కదలికలపై మానిటరింగ్‌కు కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు మంత్రి రాంప్రసాద్ రెడ్డి. రాష్ట్రంలో పాతవాహనాలకు గ్రీన్‌ట్యాక్స్ తగ్గించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఏపీలో నడిచే ట్రావెల్స్ బస్సుల్ని తగ్గిస్తామన్నారు. ఆ బస్సులు ఏపీకి వచ్చి రీరిజిస్ట్రేషన్ చేసుకుంటాయన్నారు. రాష్ట్రంలో తిరిగే 1,800 ఏఐటీపీ బస్సులు గంటకు 80 కి.మీ. వేగాన్ని మించి వెళ్లకుండా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు.

## అవనిగడ్డలో మంత్రి లోకేష్ పర్యటన



అవనిగడ్డ మంత్రి నారా లోకేష్ అవనిగడ్డ నియోజకవర్గలో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి లోకేష్కు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

కొక్కిలిగడ్డ నుంచి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి మంత్రి చేరుకున్నారు. ఆలయం వద్ద దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు వేద ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. ఆలయం సమీపంలో గ్రామస్తులు, భక్తులను ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. “బాగున్నారా” అంటూ ప్రజలతో కరచాలనం చేసారు.




స్వామివారి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం అందించి మంత్రిని సత్కరించారు. అనంతరం మోపిదేవిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయ సమావేశంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్ తదితరులు దర్శనంలో పాల్గొన్నారు.

మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో రూ.1.40 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించారు. విద్యార్థులతో ముచ్చటించి విద్యా సదుపాయాలపై ఆరా తీసారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

పర్యటన మొత్తం సందర్భంగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులతో మమేకమై మంత్రి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు

హైదరాబాద్ హైదరాబాద్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. విద్యానగర్లో నివాస ప్రాంతాల్లోకి చొరబడిన కోతుల గుంపు బీభత్సాన్ని సృష్టించాయి. ఈ కోతుల గుంపు స్థానికుల్లో భయాందోళనలు సృష్టిస్తోంది. తాజాగా మహిళపై ఒక్కసారిగా కోతుల గుంపు దాడి చేసింది. దాడిలో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన మహిళను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. తరచూ కాలనీల్లో సంచరిస్తున్న కోతుల గుంపులతో పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయాందోళనలో వున్నారని స్థానికులు అంటున్నారు. కోతుల దాడులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల డిమాండ్. జీహెచ్ఎంసీ, అటవీ శాఖ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేసారు. కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేసారు. నివాస ప్రాంతాల్లో భద్రతా చర్యలు పెంచాలని ప్రజల విజ్ఞప్తి చేసారు. కోతుల బెడదపై అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యుత్ షాక్ తో లైన్ మెన్ మృతి



జనగామ మండలం చీటకోడూర్ గ్రామంలో విషాదం నెలకొంది. విద్యుత్ షాక్తో లైన్మన్ రాధమల్ల కరుణాకర్ రెడ్డి మృతి చెందాడు. ట్రాన్స్ఫార్మర్ వద్ద లైన్ తనిఖీ చేస్తుండగా ప్రమాదం జరిగింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సమస్య పరిశీలనకు లైన్మన్ వెళ్లాడు. స్తంభం ఎక్కిన సమయంలో కరెంట్ షాక్కు గురైయాడు. ప్రమాదవశాత్తు స్తంభం పై నుంచి కిందపడి మృతి చెందాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు శుభవార్త.. ఇకపై ఎరువుల బుకింగ్ సులభం

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం సాగుకు సిద్ధమవుతున్న రైతులకు ఎరువుల పంపిణీలో శుభవార్త అందించింది. సాంకేతిక సమస్యలను తొలగించి, బుకింగ్ ప్రక్రియను సులభతరం చేశారు. రైతులు తమ సొంత మండలంలోనే యూరియా పొందేలా నిబంధనలు మార్చారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు ఎరువులు చేరేలా యాప్‌ను మెరుగుపరిచారు.ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేయడానికి, ప్రతి రైతు తమ మండల పరిధిలోనే ఎరువులు బుక్ చేసుకోవాలని, ప్రతి పంటకు ఎకరానికి గరిష్టంగా రెండు బస్తాల యూరియా మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.

# సమాజంలో మార్పు తెచ్చేందుకే విద్యాశాఖను ఎంచుకున్నా!

**అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం**

**సంస్కరణలు పూర్తయ్యాయి, ఇక బోధనపైనే టీచర్లు శ్రద్ధ వహించాలి**

**విద్యార్థులు చదవకపోతే ముఖ్యమంత్రి నాకు మైనస్ మార్కులు వేస్తారు**

**మోపిదేవి హైస్కూలు నూతన భవనాల ప్రారంభోత్సవంలో విద్యా శాఖ మంత్రి లోకేష్**

కొక్కిలిగడ్డ (అవనిగడ్డ): సమాజంలో మార్పు తెచ్చేందుకే నేను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నాను. దీనిని నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. విద్యావ్యవస్థలో మార్పు తేవడం ఉపాధ్యాయుల సహకారంతోనే సాధ్యమవుతుంది. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్నది నా ధ్యేయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ. 1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ కొక్కిలిగడ్డ హైస్కూలు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశాం, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని సూచించారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాం. రాష్ట్రవ్యాప్తంగా హార్డ్ వేర్ (ఇన్ ఫ్రా) మెరుగైంది, సాఫ్ట్ వేర్ (లెర్నింగ్ అవుట్ కమ్స్) మెరుగు పర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. కొక్కిలిగడ్డ హైస్కూలులో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ తప్ప అన్ని సౌకర్యాలు కల్పించాం. అభ్యసనా ఫలితాల మెరుగుదలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి. ఫార్మేటివ్, సమ్మెటివ్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపర్చాలి. వెనుకబడిన విద్యార్థుల పనితీరును మెరుగుపర్చేందుకు బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ను అందజేస్తాం. వివిధ తరగతుల్లో వెనుకబడిన పిల్లలు ఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకొని, అటువంటి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.

తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్ల ఫలితాలతో యాడ్స్

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో యాడ్స్ ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు. గత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తూ వస్తున్నాం. టీచర్లు ఇక పూర్తిస్థాయిలో బోధనపైనే శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు తమ రోజువారీ విధినిర్వహణలో ఏదైనా సమస్య తలెత్తితే మీరు ఎంఇఓ, డిఇఓలకు వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, లీప్ యాప్ ద్వారా నేరుగా నాకు చెప్పొచ్చు. వచ్చేనెల 16,17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్ ? టీచర్ మీటింగ్ సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నాం. ఉపాధ్యాయులంతా చొరవ తీసుకొని తల్లిదండ్రులను చైతన్యపర్చి లీప్ యాప్ డౌన్ లోడ్ చేయించండి. విద్యావ్యవస్థలో నేను అనుకున్నది సాధించాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సహకారం అవసరం. అందరి సమిష్టికృషితోనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలుగుతాం. అందరం టీమ్ వర్క్ గా పనిచేసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం.వందరోజుల ప్రణాళికలతో మంచి ఫలితాలుఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలుచేసిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక, జిఎఫ్ఎల్ఎన్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల్లో యాడ్స్ ఇవ్వడం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ దీర్ఘకాలంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ అవసరం లేనివిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. పదోతరగతిలో బాలికలు ఫెయిలైతే వారు సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది, ఈ అంశాన్ని కూడా ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. గత ఏడాది మెగా డిఎస్సీ ద్వారా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ మనీష మాట్లాడుతూ... కేవలం 155 రోజుల్లో డిఎస్సీని పారదర్శకంగా పూర్తిచేసి, నాలాంటి వేలాదిమంది టీచర్ల కల నెరవేర్చారంటూ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందీ టీచర్ అనిత మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ హైస్కూలులో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన వర్క్ బుక్స్ ఫలితాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మరో టీచర్ షర్మిల మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ స్కూలులో సౌకర్యాల మెరుగుతో ఈ ఏడాది కొత్తగా 39మంది విద్యార్థులు చేరారని, వారంతా ప్రైవేటు కాన్వెంట్ల నుంచే వచ్చారని చెప్పారు. ఇందుకు కృషిచేసిన టీచర్లను మంత్రి లోకేష్ అభినందించారు. తమ స్కూలులో పాల్ ల్యాబ్ ఒక్కటి ఏర్పాటుచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని టీచర్ షర్మిల తెలుపగా, త్వరలోనే ఆ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరలో క్లిక్కర్ టెక్నాలజీ కూడా అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు

## మల్లారెడ్డి యూనివర్సిటీలో 3వ కాన్వొకేషన్ డే (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు



మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో బుధవారం 3వ కాన్వొకేషన్ డే (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. విశిష్ట ప్రతిభ కనబరిచిన టాపర్లకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మల్లారెడ్డి, లక్ష్యాలను ముద్దాడుతూ భవిష్యత్తును జయించాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నేటి పోటీ ప్రపంచంలో నిరంతరం నేర్చుకునే తత్వం, పట్టుదల ఉన్నవారికే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థుల ఆనందోత్సాహాలతో యూనివర్సిటీ క్యాంపస్ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

## భవిష్యత్ నీటి అవసరాల కోసం ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

**నందిగామలో నూతన అపార్ట్మెంట్ వద్ద ఇంకుడు గుంతల ప్రారంభోత్సవం వాల్ పోస్టర్ ఆవిష్కరణ.**



నందిగామ, భూగర్భ జలాల పరిరక్షణకు మరియు భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం అత్యంత అవసరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.నందిగామ పట్టణం 12వ వార్డు కేవీఆర్ కాలేజ్ కాల్వకట్ట రోడ్డులో బుధవారం నిర్వహించిన ఇంకుడు గుంతల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అపార్ట్మెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించి, ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరిస్తున్న వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలోకి ఇంకించడం ద్వారా భూగర్భ జలాల మట్టాలను పెంచవచ్చని తెలిపారు. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా భూగర్భ జలాల నిల్వలు తగ్గిపోతున్నాయని, ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రతి అపార్ట్మెంట్, ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థ మరియు గృహ సముదాయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.నీటి సంరక్షణ ఒక సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యక్రమాలకు సహకరించాలని, జల వనరుల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆమె అన్నారు. భూగర్భ జలాలను పునరుద్ధరించేందుకు చేపడుతున్న కార్యక్రమాలు భవిష్యత్‌లో నీటి కొరత నివారణకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అపార్ట్మెంట్ నివాసితులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కొక్కిలగడ్డలో శ్రీ మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్

మోపిదేవి: కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం, కొక్కిలగడ్డలో జడ్పీ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి దేవాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు ఆలయ పండితులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రి లోకేష్ కు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి, భాష్యం ప్రవీణ్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, జోనల్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కంటోన్మెంట్ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించండి: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

చాదర్‌ఘాట్ విక్టోరియా ప్లే గ్రౌండ్‌లో ఈనెల 21న జరిగిన జూనియర్, సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి 12 బంగారు పతకాలు, 2 వెండి పతకాలను సాధించిన కంటోన్మెంట్ క్రీడాకారులు బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ ను తన నివాసంలోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ పతక విజేతలను, వారి కోచ్‌లను మనసారా అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని, మీరు మరింత కష్టపడి సాధన చేసి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కంటోన్మెంట్ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని,మీ కలల సాకారానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని క్రీడాకారులకు కావాల్సిన ప్రత్యేక సహాయ సహకారాలన్నీ ప్రభుత్వం తరఫున అందిస్తానని హామీ ఇచ్చారు.క్రీడలను ప్రోత్సహించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా యువజన, క్రీడల అధికారి నందకిషోర్ గోకుల్, కోచ్ హేమలత, పతక విజేతలైన క్రీడాకారులు పాల్గొన్నారు

## ఎంఎస్ మక్తాలో టీఆర్ఎస్ జెండా ఎగురవేసిన కవిత

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఎంఎస్ మక్తా లో తెలంగాణ రక్షణ సేన జెండా ను పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఎగురవేసారు. రాజ్ భవన్ ఎదురుగా ఉన్న రైల్వే ట్రాక్ వద్ద నుంచి పాదయాత్రగా వెళ్తూ స్థానికులతో మాట్లాడారు.

అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు. జూన్ 2న ఉప్పల్ భగాయత్ లో చేపట్టనున్న తెలంగాణ ఉద్యమకారుల భూపోరాటం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 'మిర్జాపూర్: ది మూవీ' ఫస్ట్ లుక్ క్యారెక్టర్ పోస్టర్లు విడుదల




మిర్జాపూర్: ది మూవీ టీజర్ విడుదలకు ఒక రోజు ముందు మేకర్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ఫస్ట్ లుక్ క్యారెక్టర్ పోస్టర్లను విడుదల చేశారు. మిర్జాపూర్ ప్రపంచాన్ని నిర్వచించిన 'గద్దీ', మున్నా భయ్యా, గుడ్డు భయ్యా, కాలీన్ భయ్యా పాత్రలతో రూపొందించిన ఈ పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "గద్దీ హై తో హమ్ హై" అనే శక్తివంతమైన సందేశంతో విడుదలైన ఈ పోస్టర్లు మిర్జాపూర్ యూనివర్స్‌లోని అధికారం, వారసత్వం, ప్రత్యర్థిత్వాలను మరోసారి గుర్తు చేస్తున్నాయి.ఈ పోస్టర్ల విడుదలతో అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. మిర్జాపూర్ ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన పాత్రలు మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానుండటంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ సాగుతోంది.అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పిస్తున్న మిర్జాపూర్: ది మూవీ చిత్రానికి గుర్మీత్ సింగ్ దర్శకత్వం వహించగా, పునీత్ కృష్ణ కథను అందించారు. రితేష్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కాసిమ్ జగ్‌మాగియా, విశాల్ రామ్‌చందానీ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు భాషలోనూ విడుదల కానున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2026 సెప్టెంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

## పోగొట్టుకున్న 10 ఫోన్లను బాధితులకు అందజేత పిడుగురాళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకట్రావు

పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 ఒ 2025, 2026 సంవత్సరంలో పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్ లను బాధితులకు అందజేయడం జరిగింది అని పిడుగురాళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ( సైబర్ సెల్/ సెంట్రల్ ఎక్విప్మెంట్, ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ) ఉపయోగించి పిడుగురాళ్ల పోలీసులు ఎప్పటికప్పుడు రికవరీ చేసి బాధితులకు 10 సెల్ ఫోన్ లను అందజేసామన్నారు. ఫోన్ పోయిన బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ లో ఐఎంఈఐ (ఐఓఇఐ) నంబర్, కొనుగోలు రసీదులతో సహా స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ తో జతచేసి అందజేయాలని సీఐ వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ బాధితులు పల్నాడు జిల్లా ఎస్పీ కి, పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు కు కృతజ్ఞతలు తెలియపరిచీ ఆనందం వ్యక్తం చేశారు.

## గద్వాల వీవర్స్ సొసైటీ సారీ హౌస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ప్రముఖ యాంకర్ సుమ

జూబ్లీహిల్స్ రోడ్ నెం.59లో నూతనంగా ఏర్పాటు చేసిన గద్వాల వీవర్స్ సొసైటీ సారీ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొనగా, ప్రముఖ యాంకర్ సుమ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ చేనేత రంగం రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. గద్వాల చేనేత కళాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి సారీ హౌస్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. నేత కార్మికుల సంక్షేమం, చేనేత ఉత్పత్తుల ప్రాచుర్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రముఖ యాంకర్ సుమ మాట్లాడుతూ, గద్వాల చేనేత కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా సారీ హౌస్ ఏర్పాటు కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా వేలాది మంది నేత కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. గద్వాల చీరలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే నవీన్ యాదవ్, యాంకర్ సుమతో కలిసి సారీ హౌస్‌ను ప్రారంభించి, ప్రదర్శనలో ఉంచిన వివిధ రకాల గద్వాల చీరలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, చేనేత కార్మికులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథం..
## మెమో-57 చారిత్రాత్మక నిర్ణయం..
## హర్షం వ్యక్తం చేసిన చీర్ల కిరణ్
## అర్హులైన టీటీడీ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ అమలు చేయాలి..

తిరుపతి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెం.57 ద్వారా అర్హులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఒపీస్ ) వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న మానవతా దృక్పథానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ అమలుకు ముందు నియామక ప్రక్రియ పూర్తయి, పరిపాలనా కారణాల వల్ల ఆలస్యంగా విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ)లో కూడా మేనేజ్‌మెంట్ పరమైన ఆలస్యాల కారణంగా 2004లో ఉద్యోగాలు పొందాల్సిన అనేక మంది అభ్యర్థులకు 2005లో నియామకాలు లభించాయని, దీంతో వారు పాత పెన్షన్ విధానానికి అర్హులైనా కొత్త పెన్షన్ విధానం (సిపిస్ ) పరిధిలోకి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. మెమో-57 స్ఫూర్తిని కొనసాగిస్తూ, టీటీడీలో మేనేజ్‌మెంట్ ఆలస్యం వల్ల అన్యాయానికి గురైన అర్హులైన ఉద్యోగుల పరిస్థితిని కూడా ప్రభుత్వం మరియు టీటీడీ సానుకూలంగా పరిశీలించి, వారికి సైతం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని చీర్ల కిరణ్ కోరారు. రాష్ట్రంలో ఇంకా సిపిస్ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరించి, ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు మరిన్ని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## అడవిలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం:
## బద్వేల్ రూరల్ పోలీసుల విచారణ



బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్. రామాపురము అటవీ ప్రాంతంలో సుమారు 60 సంవత్సరాల వయస్సు పైబడిన ఒక గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు బద్వేల్ రూరల్ పోలీసులు తెలిపారు. రాచాయపేట మరియు ఎస్ రామాపురము ఇంచార్జ్ గ్రామ రెవిన్యూ అధికారి గూడూరు గురప్ప తెలిపిన వివరాల ప్రకారం రామాపురము ఎస్సీ కాలనీకి చెందిన నాగదాసరి కిట్టయ్య, చౌదూరు వెంకటేశు, పసుపులేటి సంతోష్ అనే వ్యక్తులు టి సంద్రపల్లి పల్లికి పడమర దిక్కున ఉన్న అడవిలో మేకలు మేపుకోవడానికి వెళ్లారు. అక్కడ 'చక్కని కోన – పంగాల శెల' వద్ద ఒక మహిళా శవము కుళ్లిపోయి, దుర్వాసన వస్తూ ఉండటాన్ని గమనించి వారు గ్రామస్తులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని గ్రామ రెవిన్యూ సహాయకుడు ఆర్లగడ్డ నరసింహ రాజు ద్వారా తెలుసుకున్న విఆర్ఓ గురప్ప, బుధవారం ఉదయం గ్రామస్తులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతురాలి వివరాలు ఒ ఆనవాళ్లు:వయస్సు: సుమారు 60 సంవత్సరాల పైబడి ఉంటుంది. ధరించిన దుస్తులు: ఆరెంజ్ కలర్ చీర, బులుగు (బ్లూ) రంగు రవిక (దానిపై తెలుపు గుర్తులు ఉన్న డిజైన్) ఉన్నాయి. మరణానికి గల కారణాలు (ప్రాథమిక అంచనా): సదరు మహిళ మతిస్థిమితం లేని వ్యక్తిగా భావిస్తున్నారు. గతంలో (ఈనెల 4వ తేదీన) ఆమె రామాపురము గ్రామంలో సంచరిస్తూ, గ్రామస్తులు పెట్టిన ఆహారాన్ని కూడా సరిగా తినకుండా తిరిగేదని స్థానికులు గుర్తుపట్టారు. మతిస్థిమితం లేకపోవడం వల్ల ఆమె అటవీ ప్రాంతంలోకి వెళ్లి ఉండవచ్చని, ఎండ తీవ్రతకు తోడు నీరు, ఆహారం లభించక నీరసించి చనిపోయి ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై గ్రామ రెవిన్యూ అధికారి గూడూరు గురప్ప వీఆర్ఏ లు ఆర్లగడ్డ నరసింహ రాజు, నాగదాసరి రాజశేఖర్ బాబులతో కలిసి బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతురాలి వివరాల కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈమెకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా బద్వేల్ రూరల్ పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు

## కొమురవెల్లి లో అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు?



సిద్దిపేట కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. ఫిర్యాదారుడు సార్ల సురేష్ తన ఇంట్లో ఎవరు లేనప్పుడు, ఇంట్లో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 30-05-2026 రోజున కొమురెల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం 23-06-2026 న కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేచరేణి గ్రామ శివారులో గల గుర్జకుంట కమాన్ వద్ద ఎస్ఐ. టి. మహేష్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో నిందితులు ఏ-1. డొంగరి రాజు ఏ-2: పొట్ట ప్రవీణ్ ఏ-3: బొడ్డుల శ్రీనాథ్ మెదక్ జిల్లా కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపల దుకాణంలో మహిళ మెడలో నుండి బంగారు పుస్తెల తాడు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను అపహరించినట్లు, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొబైల్ షాపులో నుండి హెచ్‌పీ ల్యాప్‌టాప్ మరియు సీసీ కెమెరా మానిటర్‌ను దొంగిలించినట్లు, అలాగే కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ చేసి బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు మరియు నగదును అపహరించినట్లు అంగీకరించారు. దొంగిలించిన బంగారు ఆభరణాలలో కొంత భాగాన్ని హైదరాబాద్‌లో విక్రయించగా, కుల్చారం కేసుకు సంబంధించిన బంగారు పుస్తెల తాడును నిజామాబాద్‌లోని0 ఎఫ్ ఈ డి బ్యాంకులో కుదువ పెట్టినట్లు విచారణలో వెల్లడైంది. స్వాధీనం చేసిన వస్తువులు:హెచ్ పి ఒక నిమిషం కంపెనీ ల్యాప్‌టాప్.సీసీ టీవీ మానిటర్‌నేరాలకు ఉపయోగించిన, పల్సర్ ఎన్ఎస్ 200 మోటార్ సైకిల్ నెం.టూ16ఇచి5296, యాక్టివా స్కూటీ నెం. ఎఉ08ఉ86373 తులాల బంగారు గొలుసు.7 గ్రాముల బంగారు ఆభరణాలు8 తులాల వెండి పట్టగొలుసులు1 తులం వెండి కుంకుమ్ భరణ,తులం వెండి ఉగ్గు గిన్నె3 మొబైల్ ఫోన్లుమొత్తం 7 లక్షల విలువగల సొత్తు స్వాధీనం ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన బి. రమేష్, సిఐ. చెరియాల, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ. టి. మహేష్ తో పాటు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్,ఎస్ఐ తిరుపతి రెడ్డి మరియు సిబ్బందినీ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

## మంగళంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం..
## చేతివృత్తులతోనే ఆర్థికాభివృద్ధి...
## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ',రాస్' డైరెక్టర్ వి. నాగరాజు..




రేణిగుంట రాస్ జన శిక్షణ సంస్థాన్,తిరుపతి వారి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం మంగళం నందు మహిళలకు మగ్గం వర్క్ (ఆర్య వర్క్) పై మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాస్ డైరెక్టర్ వి.నాగరాజు మరియు జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ బి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వి.నాగరాజు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృత్తులు నేర్చుకుని అభివృద్ధి చెందాలని తెలియజేశారు. నేటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబంలో ప్రతి ఒక్కరూ పనిచేస్తూ ముందుకు సాగాలని తెలిపారు. అంతే కాకుండా జన శిక్షణ సంస్థాన్ నిర్వహించే వివిధ రకాల చేతి వృత్తుల పై శిక్షణ తీసుకోవాలని కోరారు. తరువాత బి . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చేతివృత్తులతోపాటు ప్రతి మహిళ పొదుపు సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. అలాగే రాస్ నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వర్క్ నేర్చుకోవడానికి వచ్చినటువంటి మహిళలందరికీ ఉచితంగా ముడి సరుకుని అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ ఫీల్డ్ ఆఫీసర్ డి . నాగరాజు ,శ్రీదేవి ,క్లస్టర్ లీడర్లు వెంకటలక్ష్మి, నేర్పించే టీచర్ పి.లావణ్య మరియు 40 మంది మహిళలు పాల్గొన్నారు.

## హిజ్రాల వేధింపులు అరికట్టండి:
## ఐకాసా నాయకులు



ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారులు హిజ్రాల ఆగడాలతో అల్లాడిపో తున్నారు.. ఆళ్లగడ్డ పట్టణంలోని టీబీ రోడ్డులోని ప్రధాన రహదారిలో ఉన్న దుకాణదారుల వద్ద సోమవారం నుండి గురువారం వరకు ప్రతిరోజు ఎవరో ఒకరు హిజ్రాలు రావడం డబ్బులు అడగడం ఇవ్వని వారిపై అసభ్య పదజాలంతో దూషించి వారికి అంగాంగ ప్రదర్శనలు చేయించడం లాంటివి చేస్తూ ఉండటంతో దుకాణదారులు బెంబేలెత్తిపోతున్నారు. అంతేకాక ద్విచక్ర వాహనదారులు ఆటోల వద్ద పట్టణ శివారులలోని మలుపుల వద్ద మాటు వేసి వాహనాలను ఆపి వారి వద్ద నుంచి కూడా దౌర్జన్యంగా డబ్బులను డిమాండ్ చేస్తున్నారని ఐకాసా నాయకులు పెన్నెం సుధాకర్, బీరువాళ్ళ భాషాలు తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారాలు చేసుకోవాలంటే వీళ్లకు నజరాణాలు ఇవ్వవలసి వస్తుందని అన్నారు. రౌడీలు, గుండాలను మించి హిజ్రాలు డబ్బులు వసూలు చేస్తున్నారని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెన్నెం సుధాకర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆళ్లగడ్డ పట్టణంలోని పోలీసు వారు హిజ్రాలపై కఠిన చర్యలు తీసు కోవాలని వారిని ఆళ్లగడ్డ పట్టణంలోనికి ప్రవేశించ కుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, సభ్యుడు హుస్సేన్ భాష, వలి భాష, రాష్ట్ర మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

### పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం
### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
### అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ

రాజన్న సిరిసిల్ల వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి



గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 24(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని నర్సాపూర్ తండా గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం జరిగింది
ఇట్టి విషయం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారుఅంత్యక్రియల కొరకు మృత్యునీ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం పంపడంతో లిఉప సర్పంచ్ మోహన్ హరి సింగ్ పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిర అశోక్ మాజీ ఎంపీటీసీ రవి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాందాస్ గోపాల్ నారాయణ ప్రభు శివయ్య ప్రవీణ్ తదితరులు మృత్యునీ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు

## అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలి
## దిశా సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్ రావు




**జహీరాబాద్, జూన్ 24 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమృత పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు కొత్తగా నిర్మించిన గృహాలలో సౌర విద్యుత్ ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భూగర్భ జలాల పరిరక్షణ కొరకు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్య ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎంపీలు సురేష్ కుమార్ షెట్కార్, రఘునందన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగులు
## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉజ్వల్ రెడ్డి




**జహీరాబాద్, జూన్ 24 ప్రజాబలం ప్రతినిధి:** పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి అన్నారు. మొగడంపల్లి మండలంలోని ఇప్పేపల్లీ గ్రామానికి చెందిన నరేష్, మన్నాపూర్ గ్రామానికి చెందిన రేణుక నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో బుధవారం పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి, వారితో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా స్థిరమైన నివాసం కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని స్పష్టం చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయని, అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ముబీన్, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుండారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, మొగడంపల్లి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాల్, సర్పంచులు రుక్కి బాయి హరిసింగ్, బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్‌పాటిల్, ఎస్టీ సెల్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బాణోత్‌రాజు నాయక్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

### ఈనెల 28 పల్స్ పోలియో కార్యక్రమం
### రాష్ట్రవ్యాప్తంగా 49.20 లక్షల మంది చిన్నారులే లక్ష్యం

పిడుగురాళ్ల, ఈనెల 28న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్ల లోపు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించటమే లక్ష్యంగా యంత్రాంగం సిద్ధమైంది. దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో, గతంలో పోలియో చుక్కలు వేయించుకున్నప్పటికీ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మరోసారి వ్యాక్సిన్ వేయాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పిడుగురాళ్ల పట్టణం, రూరల్ మొత్తం కలిపి సుమారుగా 12,615 మంది చిన్నారులు ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. పిడుగురాళ్ల పిహెచ్ సి పరిధిలో 3,247, ఎల్ఐసి బజార్, అన్నా క్యాంటీన్ దగ్గర ఉన్న పీహెచ్సీ నందు 2,608, కరాలపాడు పిహెచ్ సి పరిధిలో 3,301, జానపాడు రోడ్డు పి హెచ్ సి పరిధిలో 1,933, ప్రజాశక్తి నగర్ పిహెచ్ సి లో 1,526 మంది చిన్నారులు ఉన్నారు. మండలం మొత్తం 12,615 మంది చిన్నారులు పోలియో చుక్కలు వేయించుకునేటందుకు సిద్ధంగా ఉన్నారు. తొలి రోజు పోలియో కేంద్రాల్లో చుక్కలు వేయించుకోలేని వారికోసం ఆ తరువాత రెండు రోజులు ఇంటింటి సర్వే ద్వారా వ్యాక్సిన్ వేస్తారని డాక్టర్లు తెలిపారు.

## చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ ఫంక్షన్ హాల్ లో నందగోపాలం భజన జామింగ్ ను విజయవంతం చేయాలి.. బేరి రామచందర్ యాదవ్
## ఆటపాటలతో భక్తి పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు..
### బేరి రామచందర్ యాదవ్ ను ఆహ్వానించిన ఎర్రగోళ్ళ శ్రీనివాస్ యాదవ్..

**శేర్లింగంపల్లి (ప్రజాబలం ప్రతినిధి )జూన్ 24** హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ ఫంక్షన్ హాల్ లో ఎర్రగోళ్ళ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే నందగోపాలం భజన జామింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సామాజిక సేవా రత్న అవార్డు గ్రహీత, బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, పరిగి నియోజకవర్గ కంటెస్టింగ్ ఎమ్మెల్యే బేరీ రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆటపాటలతో భక్తి పాటలతో సాంస్కృతిక కార్యక్రమానికి హాజరు కావాలని శ్రీనివాస యాదవ్ బేరి రామచందర్ యాదవ్ ను కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందగోపాలం భజన జామింగ్
ఆటపాటలతో భక్తి పాటలతో సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశారని, అధ్యాత్మికతో కూడిన పాటలను వినేందుకు మంచి అవకాశమని ప్రతి ఒక్క శ్రీ కృష్ణుని భక్తులు నందగోపాలం భజన జామింగ్ లో పాల్గొని భక్తి, ముక్తిని పొందాలని కోరారు. చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ హాల్లో ఈ నెల 25వ తేదీన భక్తులకు కృష్ణ వాణి ఉరవృత లభించే శ్రీకృష్ణుని భజనలు భక్తి పాటలు అనేకమైన సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించబడుతుందని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. 25 జూన్ సాయంత్రం ఐదు గంటల 30 నిమిషముల నుండి రాత్రి 9 వరకు ఈ ముఖ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, హృదయానికి హత్తుకునే ఆటల దరువు కార్యక్రమానికి నన్ను ఆప్యాయంగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. యాదవులు, శ్రీకృష్ణుని అభిమానులు ఎవరైనా సరే మన శ్రీనివాస్ యాదవ్ ప్రోగ్రాంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇష్టమైన శ్రీకృష్ణుని పాటలను కంచు కంఠముతో ఆయన వినిపించగలరన్నారు. అద్భుతం కేశవం రామ నారాయణం నీ హృదయానికి హత్తుకుంటుందనీ, గోవింద బోలో హరి గోపాల బోలో .. రాధా రమణ హరి గోవింద బోలో .. రాధా రాధా గోవిందా... లాంటి ఎన్నో మరెన్నో భజన పాటలు వినిపిస్తూ సంగీత కచేరి ద్వారా మిమ్మల్ని ఆనందపరచడానికి శ్రీనివాస్ సిద్ధంగా ఉన్నారనీ, అందరూ పాల్గొనాలని బేరి రామచంద్ర యాదవ్ కోరుతున్నారు. ఎర్రగోళ్ళ శ్రీనివాస్ యాదవ్ గారు ముఖ్యంగా యాదవ బిడ్డలు తప్పకుండా రావాలని కోరారు. అనంతరం నిర్వాహకులు ఎర్రగోళ్ళ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ నందగోపాలం భజన జామింగ్ ఈ నెల 25వ తేదీన సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు నుండి తొమ్మిది గంటల వరకు చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ మేన్ హాల్ నిర్వహిస్తారని ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాలని కోరారు. ఆహ్వానం కోరిన వెంటే నందగోపాలం భజన జామింగ్ కార్యక్రమానికి వస్తానని మాట ఇచ్చిన బేరి రామచందర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన శ్రీనివాస్ యాదవ్.




## వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో
## ఆమెకు 56,300/- అందజేత



విజయవాడ జూన్ 24 : ఎన్టీఆర్ జిల్లా మైలవరం గ్రామానికి చెందిన మెల్లమర్తి శ్రీలక్ష్మి గత 13 సంవత్సరాలుగా వితంతువుగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ జీవిస్తున్నారు. ఇతరుల ఇళ్లల్లో పనులు చేస్తూ తన కుమారుడు, కుమార్తెను పెంచి పెద్దవారిగా తీర్చి దిద్దారు. ఆమె కుమారుడు శివ గోపయ్య (23) గత ఆరు సంవత్సరాలుగా కుటుంబానికి ఏకైక ఆధారంగా పనిచేస్తూ తల్లికి అండగా నిలిచాడు. కానీ విధి ఒక్కసారిగా అతని జీవితాన్ని తలకిందులు చేసింది. 30 ఏప్రిల్ ఉదయం, మైలవరం నుండి విజయవాడకు పని మీద వెళ్తుండగా వెలగలేరు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గోపయ్య తీవ్రంగా గాయపడ్డాడు. అతని తొడ ఎముక విరగడంతో శస్త్రచికిత్స చేసి మెటల్ రాడ్ అమర్చారు. తలకు తీవ్ర గాయమై రక్తం గడ్డకట్టింది. ప్రస్తుతం మంచానికే పరిమితమైన గోపయ్య కుటుంబానికి ఆదాయం పూర్తిగా నిలిచిపోయింది.
దీనితో తగు ఆర్థిక సహాయానికై గోపయ్య తల్లి చేసిన విజ్ఞప్తికి స్పందించిన వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో ఆమెకు 56,300/- అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షుడు బంగారు తాతారావు మాట్లాడుతూ గోపయ్య కోలుకుని తిరిగి తన తల్లికి, కుటుంబానికి అండగా నిలబడేందుకు సహాయపడిన గౌరవ దాతలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

## పేదవాళ్ళ సొంతిటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...
## ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రాష్ట్రంలో ప్రతీ పేదవాడి చిరకాల వాంచ అయిన సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరుతోందని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు,బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ 29వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఆమె పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తే కడుపు నిండిపోతుందన్నారు,రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక పథకం ద్వారా లక్షల మంది లబ్ధిదారులు సొంతింటి కలను నెరవేర్చుకున్నారన్నారు. ఇంకా ఇందిర్మమ ఇంటి పథకానికి దరఖాస్తు చేసుకోని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, కౌన్సిలర్ సంగీతా మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీ (జి.ఓ. నెం. 173)ను స్వాగతించిన టోమో



హైదరాబాద్ జూన్ 24, హైదరాబాద్ అర్బన్ రీజియన్‌కు నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీ (జి.ఓ. నెం. 173)ను తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్(టోమో) స్వాగతించింది. ఈ సందర్భంగా సోమజి గూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (TOMO) అధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తేఖార్ మెహ్దీ మాట్లాడుతూ, “హైదరాబాద్ అర్బన్ రీజియన్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జి.ఓ. నెం. 173 ద్వారా ప్రవేశపెట్టిన నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీని టామీ హర్షాతిరేకంతో స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పాలసీ




అవుట్‌డోర్ ప్రకటనల రంగంలో పారదర్శకత, భద్రత, బాధ్యతాయుత నిర్వహణ మరియు క్రమబద్ధమైన నియంత్రణకు ఒక కీలక ముందడుగు” అని అన్నారు. అనంతరం టామీ ప్రధాన కార్యదర్శి కె. రమేష్ మాట్లాడుతూ, “పట్టణ ప్రకటనల రంగాన్ని క్రమబద్ధీకరిస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు ప్రజల భద్రత, నగర సౌందర్యాన్ని పరిరక్షించే దిశగా కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్ర ఏ. రేవంత్ రెడ్డికి మా సంఘంహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది అలాగే ఈ సమగ్ర మార్గదర్శకాలను రూపొందించి అమలు చేయడంలో కృషి చేసిన GHMC, సైబరాబాద్ మరియు మల్కాజ్‌గిరి సంబంధిత అధికారుల సేవలను కూడా అభినందిస్తున్నాము” అనితెలిపారు. సమావేశానంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్లో ప్రతి ఓటరు పాల్గొనాలి...

## నేటి నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026 ప్రారంభం:జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)-2026 కార్యక్రమం జూన్ 25, 2026 నుంచి జిల్లాలో ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు, ఓటరు జాబితాను మరింత ఖచ్చితంగా పారదర్శకంగా రూపొందించేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం, ఓటరు జాబితాలోని తప్పులను సరిదిద్దడం, మార్పులు, చేర్పులు, తొలగింపులను పారదర్శకంగా నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు, జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు జిల్లాలో ఇంటింటి సర్వే (ఎన్యూమరేషన్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని, ప్రజలు వారికి అవసరమైన సమాచారం అందించి సహకరించాలని కోరారు.

ఎస్ఐఆర్-2026 కార్యక్రమ షెడ్యూల్

ఇంటింటి సర్వే / ఎన్యూమరేషన్: జూన్ 25 నుంచి జూలై 24, 2026 వరకు ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ: జూలై 31, 2026 క్లెయిమ్స్ అభ్యంతరాల స్వీకరణ: జూలై 31 నుంచి ఆగస్టు 30, 2026 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారం: సెప్టెంబర్ 28, 2026 వరకు తుది ఓటరు జాబితా ప్రచురణ: అక్టోబర్ 1, 2026 జిల్లాలోని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూసుకోవాలని సూచించారు, ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, దానిని ఖచ్చితంగా రూపొందించడంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ బూత్ స్థాయి అధికారులకు అవసరమైన వివరాలు అందించాలని కోరారు.

## సిరిపురం జిపి నర్సరీని సందర్శించిన మర్పల్లిఎంపీడీవో, ఏపీవో




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జూన్ 24 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం సిరిపురం జిపి నర్సరీని సందర్శించిన మర్పల్లి ఎంపీడీవో శాంత మేడం మరియు ఏపీవో అంజిరెడ్డి గ్రామస్థాయిలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు పని దినములు మిగిలిపోయిన వ్యక్తులు తొలకరి వర్షాలు ప్రారంభమైన కాబట్టి చెట్లు నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సహకరించాలని నాటిన ప్రతి చెట్టును బ్రతికించాలి ప్రాణవాయువు చాలా ప్రాముఖ్యమని మర్పల్లిఎంపీడీవో శాంత మేడం తెలిపారు అదేవిధంగా రోడ్లకు ఇరువైపులా ఎక్కడైతే తప్పిపోయిన మొక్కలు ఉంటాయో అక్కడ మళ్లీ మొక్కలు నాటి వాటిని పెంచే క్రమంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని మర్పల్లి ఏపీవో

## జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి::ఎంపీ సురేష్ షెట్కర్

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి:: ఎంపీ రఘునందన్ రావు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/ప్రజలకు ప్రయోజనం చేకూర్చే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ సూచించారు, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ సురేష్ షెట్కర్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించారు. సమావేశంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపడుతున్న పనుల్లో జాప్యాన్ని నివారించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అమృత్ పథకం కింద కొనసాగుతున్న పనులను వేగవంతం చేయడంతో పాటు కొత్తగా ఏర్పడిన కోహీర్ మున్సిపాలిటీకి అవసరమైన తాగునీటి కనెక్షన్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

రోడ్లు మరియు భవనాల శాఖ, జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనుల్లో ఆలస్యంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పీఎం స్వనిధి పథకం కింద అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, డ్రోన్ సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు డ్రోన్లు అందించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చెరువుల సుందరీకరణ పనులను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు నారింజవాగు



సుందరీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులను పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగిస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని సూచించారు.

ముత్తంగి నుంచి సంగారెడ్డి చౌరస్తా వరకు జాతీయ రహదారి పనులు ఆలస్యం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్ రోడ్డు పనులు పెండింగ్‌లో ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి--పటాన్‌చెరు మార్గంలో అవసరమైన రహదారి అభివృద్ధి పనులకు సీఆర్ఎఫ్ కింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు, పీఎం కుసుం, పీఎం సూర్యఘర్ యోజన పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించి రైతులు, ప్రజలు సౌర విద్యుత్ వినియోగం వైపు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ భవనంలో కూడా సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు.

జిల్లాకు మంజూరైన 12 ఆహార ధాన్య నిల్వ గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి-పటాన్చెరు రింగ్ రోడ్డు పరిసర ప్రాంతంలో ఆధునిక చేపల మార్కెట్ ఏర్పాటు కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలు తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి జిల్లా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తండాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కార్యాలయాలు, నివాస మరియు వాణిజ్య భవనాలలో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ వ్యవస్థల ఏర్పాటుపై విస్తృత అవగాహన కల్పించి ప్రోత్సహిస్తామని చెప్పారు, ఈ సమావేశంలో డీఆర్‌డీఓ జ్యోతి, జిల్లా స్థాయి అధికారులు, జాతీయ రహదారుల సంస్థ ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జననేత జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా రక్తదానశిబిరం, ఫ్రీ మెడికల్ క్యాంపు




**మియాపూర్ (ప్రజాబలం ప్రతినిధి నరేష్ )జోన్ 24.** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్ బి ఆర్ అపార్ట్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా జగదీశ్వర్ గౌడ్ తనయుడు యువ నాయకులు యూత్ అడ్వైజర్ వైభవ్ కృష్ణ గౌడ్ విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం తపిస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జననేత జగదీశ్వర్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ రామ్మోహన్ రావు, రాగం మల్లిఖార్జున యాదవ్, సఫారి సత్యనారాయణ, దొడ్డసాంబశివరావు, నడిమింటీ కృష్ణ, రాచమల్ల భాస్కర్ గౌడ్ ,బాలరాజ్ ముదిరాజ్ ,శేఖర్రెడ్డి, రవీందర్ రెడ్డి, కావూరిప్రసాద్, అమరేందర్ రెడ్డి, మూర్తి, కనకమామిడి నరేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాండ్ర రామచందర్ గౌడ్ ,రవికుమార్ గౌడ్, బాబు గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, గిరి బాబు, అమరేందర్ రెడ్డి, శివ ,యాదగిరి, రమేష్ యాదవ్, భరత్, సాయి కృష్ణ, కామినేని వాసు, ఆర్ బి ఆర్ నరసింహ, మన్నే విజయ్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, కె రాంబాబు, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం : ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/గోదావరిఖని, జూన్ 24, ప్రజాబలం** :నీట్ పరీక్ష రాయలేకపోతున్నాననే ఆవేదనతో ఓ విద్యార్థిని తన తల్లిదండ్రులకు లేఖ రాసి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత విషాదకరమని, విద్యార్థుల ప్రాణాలు కోల్పోయే పరిస్థితులకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బాధ్యత వహించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకుంటున్న లోపాలు, విద్యార్థులపై పడుతున్న మానసిక ఒత్తిడి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు నీట్ పరీక్షలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటున్నారని, తల్లిదండ్రులు అప్పులు చేసి, పొలాలు అమ్ముకుని తమ పిల్లలను నారాయణ, శ్రీచైతన్య వంటి విద్యాసంస్థల్లో చదివిస్తున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్ర నిరాశకు గురై ఆత్మహత్యలకు పాల్పడటం బాధాకరమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని, యువతను తప్పుదోవ పట్టించే విధానాలకు స్వస్తి పలికి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో విద్యార్థులను, వారి కుటుంబాలను కలిసి వారికి ధైర్యం చెప్పడంతో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తాను ఎమ్మెల్యేగా తీవ్రంగా ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం సమాజం బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్యూఐ విద్యార్థి సంఘం నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## రెవెన్యూ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి : రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్



**పెద్దపల్లి, జూన్-24, ప్రజాబలం ప్రతినిధి:** రెవెన్యూ సంబంధిత దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డితో కలిసి రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ భారతి, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. కులం, ఆదాయం, నివాసం తదితర మీ సేవ ధ్రువపత్రాలను తప్పనిసరిగా 30 రోజులలోపు జారీ చేయాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. 60 రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి జూలై 10వ తేదీలోగా అన్ని అర్హ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాధాబైనామ దరఖాస్తులన్నింటినీ జూలై 5వ తేదీలోగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి, భూ భారతి, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని, పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, జిల్లాలోని తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి సహకరించిన రైతులకు న్యాయమైన పరిహారం: కలెక్టర్ మను చౌదరి

## సికింద్రాబాద్--శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ లోని రైతులకు రూ.86 కోట్ల చెక్కుల పంపిణీ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జూన్ 24:**సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూమి ఇచ్చిన తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి.

బుధవారం కలెక్టర్ తన ఛాంబర్లో సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి నిర్మాణానికి తూంకుంట గ్రామంలో 24 ఏకరాలకు గాను మూడవ విడతగా స్థలాన్ని ఇచ్చిన రైతులకు డిఆర్ఓ మాలతితో కలిసి కలెక్టర్ 86 కోట్ల రూపాయల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడవ దఫాగా ఈ చెక్కులు అందించడం జరిగిందని, మిగిలిన వారికి తరువాత అందించడం జరుతుందని తెలిపారు.

## జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలి... సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా కేంద్రంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు లేఖ రాశారు.లేఖను బుధవారం నాడు జరిగిన దిశ మిటింగ్ లో అందజేశారు,కేంద్ర ప్రభుత్వం 2024లో తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేసిన ఏడు కొత్త జవహర్ నవోదయ విద్యాలయాలలో ఒకటి సంగారెడ్డి జిల్లాకు కేటాయించబడిందని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు విద్యాలయం ప్రారంభం కాలేదని, దీంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు,సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సంగారెడ్డి మండలం కంది మండలం, కొండాపూర్ మండలాల పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, 2026-27 విద్యా సంవత్సరంలోనే విద్యాలయం ప్రారంభించేందుకు అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరారు,జిల్లా విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జవహర్ నవోదయ విద్యాలయం ఎంతో ఉపయోగకరమని, ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలపై కఠిన చర్యలు ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి, జూన్ -24, ప్రజాబలం ప్రతినిధి:**ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలు, భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలపై సమగ్ర విచారణ నిర్వహించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత అధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించగా పోతారం గ్రామంలోని సర్వే నెం.59లో 19 ఎకరాలు 01 గుంటల భూమి, మైదంబండ గ్రామంలోని సర్వే నెం.113లో 11 ఎకరాలు 02 గుంటల భూమి ప్రభుత్వ భూములుగా నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు సదరు భూములను ఎప్పుడూ సాగు చేయలేదని, భూములు వారి భౌతిక స్వాధీనంలో కూడా లేవని విచారణలో తేలిన నేపథ్యంలో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు. తదనుగుణంగా సంబంధిత భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నోషనల్ ఖాతాలో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై, ప్రభుత్వ భూములపై అక్రమ హక్కులు పొందేందుకు సహకరించిన మిషన్ భగీరథ మంథని సబ్ డివిజన్ హెల్పర్ గుజ్జుల శ్రీధర్ , మంథని ముత్తారం ఎంపిడిఓ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ పాదాల సతీష్, ముత్తారం నరేగా ఫీల్డ్ అసిస్టెంట్ ధూమల శ్రవణ్ వారిపై, అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## యువత క్రీడలను జీవనశైలిలో భాగం చేసుకోవాలి:ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## సంగారెడ్డిలో 40వ అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఒలింపిక్ డే రన్ అనేది కేవలం క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదం చేస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు,సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన 40వ అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఒలింపిక్ టార్చ్ వెలిగించి ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడలను జీవనశైలిలో భాగం చేసుకోవాలని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఒలింపిక్ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని, క్రీడా రంగంలో మరింత మంది యువత రాణించాలని ఆకాంక్షించారు,అంబేద్కర్ మైదానం నుంచి ఐబీ వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు హరికిషన్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ జగన్, సంయుక్త కార్యదర్శులు వెంకటేశం, జేశ్వంత్ గౌడ్,పీఈటీ సంఘం బాధ్యులు షర్ఫుద్దీన్, సుభాష్ గౌడ్,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com